# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్టాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 239 | హైదరాబాద్ | శుక్రవారం | 13- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-


# సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ!!

- ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ హైకమాండ్
- ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- రాహుల్ గాంధీని కలిసి కేబినెట్ విస్తరణపై చర్చ
- క్యాబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం



హైదరాబాద్,డిసెంబర్ 12(ప్రజాక్షేత్రం:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఇప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి సహా మరో 11 మంది మంత్రులతోనే రేవంత్ సర్కార్ నడుస్తోంది. ఇంకా మరో ఆరుగురికి కేబినెట్‌లో అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతీ సారి క్యాబినెట్ విస్తరణ జరుగుతుందని బాగా ప్రచారం జరిగింది. కానీ ఇతర రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ హైకమాండ్ ఆదిశగా అడుగులు లేయలేదు. కొత్త యేడాదిలో సరికొత్త జోష్‌తో రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపిస్తానని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సీఎం ప్రకటనకు తగినట్టుగానే సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తోంది. ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ కూడా ఫోకస్ పెట్టింది. దీంతో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం ఢిల్లీకి చేరింది. కేబినెట్‌లో మిగతా 2లో...

## పొరపాట్లకు తావులేకుండా సర్వే

- ఈనెల 31లోగా దరఖాస్తుల పరిశీలన పూర్తి
- ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నాం
- సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం
- కలెక్టర్‌లతో మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్
- మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ
- ఇందిరమ్మ ఇండ్లపై ప్రభుత్వం వేగంగా అడుగులు
- దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధింపు



హైదరాబాద్,డిసెంబర్ 12(ప్రజాక్షేత్రం:

ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. కలెక్టర్‌ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధించిన మంత్రి.. పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు మంత్రి పొంగులేటి మిగతా 2లో..

## కోర్టుల్లో మతపరమైన పిటిషన్ల నిరాకరణ

- మతపరమైన స్థలాలపై వ్యాజ్యాలను స్వీకరించకూడదు
- పెండింగ్ కేసులపైనా తీర్పులు ఇవ్వొద్దు!
- దిగువ న్యాయస్థానాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు



న్యూఢిల్లీ,డిసెంబర్ 12(ప్రజాక్షేత్రం:

దేశ వ్యాప్తంగా పలుచోట్ల వివిధ ప్రార్థనా స్థలాల్లో నిర్వహిస్తున్న సర్వేలు ఉద్రిక్త పరిస్థితులకు దారి తీస్తున్న తరుణంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం కొనసాగుతున్న సర్వేలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఏ కోర్టులోనూ ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించిన పిటిషన్లు తీసుకోరాదని, అలాగే ఎలాంటి ఆదేశాలు జారీ చేయరాదని స్పష్టం చేసింది. ప్రార్థనా స్థలాల చట్టం-1991కి సంబంధించి అనుకూలంగా, మిగతా 2లో..

## రైతుకు బేడీలు వేయడం అమానవీయం

- రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనం
- లగచర్ల రైతులకు అండగా ఉంటాం
- గవర్నర్ కూడా అంశంపై విచారణకు ఆదేశించాలి
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,డిసెంబర్ 12(ప్రజాక్షేత్రం:

గుండెపోటుకు గురయిన లగచర్ల గిరిజన రైతు హీర్యా నాయక్‌కు బేడీలు వేయడం అమానవీయం, రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. జైలులో ఉన్న రైతు బిడ్డ హీర్యా నాయక్‌కు నిన్న గుండెల్లో నొప్పి వస్తే.. వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కుటుంబసభ్యులకు చెప్పకుండా, బయటకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. ఆస్పత్రికి తరలించకుండా.. చికిత్స అందించకుండా అమానవీయంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జైలులో ఉన్న లగచర్ల రైతు హీర్యా నాయక్ గుండెపోటుకు గురవగా అతడిని బేడీలతోనే ఆస్పత్రికి తరలించడం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని ఖండిస్తూ హైదరాబాద్‌లోని నంది నగర్‌లో ఉన్న తన నివాసంలో కేటీఆర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తోందని.. బేడీలు వేసి అవమానించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా లగచర్ల రైతులకు మిగతా 2లో..

## ఎస్సీ వర్గీకరణ అమలు కోసం జనవరి 27న వెయ్యి గొంతులు.. లక్ష డప్పులతో దండోరా

- వర్గీకరణ జరిగితే విజయోత్సవ డప్పు
- లేదంటే అడ్డుకునే వాళ్లకు చావు డప్పు.
- మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలి.
- మాదిగ కళాకారులను విస్మరించిన రేవంత్ ప్రభుత్వం.
- ప్రభుత్వం గుర్తించిన ప్రముఖులలో తెలంగాణ కోసం త్యాగం చేసిన నేతలను ఎందుకు విస్మరించారు?
- కళాకారులలో, ప్రముఖులలో మహిళల స్థానం ఎక్కడ ?
- కేసిఆర్ రేవంత్ రెడ్డి పెట్టిన బొమ్మలు తెలంగాణకు తల్లులు కారు...



హైదరాబాద్ డిసెంబర్ 12 (ప్రజాక్షేత్ర):

హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ప్రెస్ మీట్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ జనవరి 27వ తేదీన హైదరాబాదులో ఎస్సీ వర్గీకరణ కోసం 1000 గొంతుకలు లక్ష డబ్బులు తో మాదిగ దండోరా ప్రదర్శనను నిర్వహిస్తాం అప్పటికే ఎస్సీ వర్గీకరణ అమలులోకి వస్తే విజయోత్సవ డప్పులు మోగిస్తాం లేకపోతే వర్గీకరణను అడ్డుకునే వాళ్లకు చావు డబ్బును మోగిస్తాం ఎస్సీ వర్గీకరణ సాధనలో అంతిమ పోరాటం మాదిగ కళాకారుల 1000 గొంతులు లక్ష డబ్బులతో జరిగే ప్రదర్శన మాదిగ కళాకారులు కవులు మిగతా 2లో..

## ధరణి పోర్టల్ సేవలు తాత్కాలికంగా నిలిపివేత

- డేటాబేస్ వెర్షన్ అప్‌గ్రేడ్ కారణంగా నిలుపుదల
- డిసెంబర్ 16వరకు సేవలకు అంతరాయం
- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం




హైదరాబాద్, డిసెంబర్ 12 ప్రజాక్షేత్రం:

ధరణి పోర్టల్ సేవలకు సంబంధించి తెలంగాణ సర్కార్ కీలక అప్డేట్ ఇచ్చింది. డిసెంబర్ 16వ తేదీ వరకు పోర్టల్ సేవలు తాత్కాలికంగా అందుబాటులో ఉండవని ఓ ప్రకటనలో పేర్కొంది. డేటా బేస్ వెర్షన్ అప్ గ్రేడ్ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 16వ తేదీ ఉదయం వరకు అప్ గ్రేడ్ ప్రక్రియ ముగిసే అవకాశం ఉంటుందని వివరించింది. ధరణి పోర్టల్ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఐసీకి అప్పగించిన సంగతి తెలిసిందే. ఇదే విషయంపై ఇటీవలే మీడియాతో మాట్లాడిన మంత్రి పొంగులేటి.. కీలక విషయాలను వెల్లడించారు. నిపుణుల కమిటీ రిపోర్టు ఆధారంగా ధరణి పోర్టల్ ను ఎలా ప్రక్షాళన చేయాలని చూస్తున్నామన్నారు. ప్రజలకు మంచి జరిగేలా ధరణి పోర్టల్ లో మార్పులు చేస్తామని చెప్పుకొచ్చారు. 2020 ఆర్‌వోఆర్ చట్టంలో మిగతా 2లో..

## వన్ నేషన్ వన్ ఎలక్షన్

- జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు సిద్ధమైన కేంద్రం



న్యూఢిల్లీ,డిసెంబర్ 12 ప్రజాక్షేత్రం:

జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోద్రముద్ర వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల మిగతా 2లో..

## అణు విద్యుత్ ఉత్పత్తిలో ముందున్నాం

- 60 ఏళ్లలో సాధించలేనిది.. రెండు దశాబ్దాల్లో సాధించాం
- వచ్చే పదేళ్లలో మూడు రెట్లు పెరగనున్న అణుశక్తి సామర్థ్యం
- కేంద్ర అణుశక్తి శాఖ మంత్రి జితేంద్రసింగ్ లోక్‌సభలో సమావేశాల్లో ప్రకటన

2లో



## ఛతీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

- 12మంది మావోయిస్టులు మృతి



2లో

## సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన

- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో సీఎం భేటీ
- రాహుల్ గాంధీతో భేటీ అయ్యే అవకాశం



# వన్ నేషన్ వన్ ఎలక్షన్

మెదటిపేజీ తరువాయి

బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జమిలి దిశగా కేంద్రం తీవ్రంగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు రెడీ అవుతోంది. పార్లమెంట్ పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు.. అవిపూర్తైన వందరోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు. జమిలి ఎన్నికలు.. అంటే.. వన్‌నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు.. మిగిలిన ఐదేళ్లూ పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు. 1952లో తొలి సాధారణ ఎన్నికల నుంచి 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే తర్వాతి కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం వంటి కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని కోవింద్ కమిటీ చెప్పింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబంధించి పలు సవరణలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతు న్నారు జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు కనీసం 67 శాతం సానుకూల ఓట్లతో ఆమోదించాల్సి ఉంటుంది. అంతేకాకుండా.. ఎన్నికల అంశం ఉమ్మడి జాబితాలో ఉన్న నేపథ్యంలో ఈ బిల్లుకు దేశంలోని కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోద ముద్రవేయాలి. అంటే 543 స్థానాలున్న లోక్‌సభలో కనీసం 67 శాతం అంటే.. 362 ఎంపీలు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటువేయాలి. దీంతోపాటు రాజ్యసభలో 245 సీట్లలో 67 శాతం అంటే 164 మంది సభ్యులు ఈ బిల్లును సమర్థించాలి. దీనికి తోడు కనీసం 14 రాష్ట్రాల అసెంబ్లీలు బిల్లును ఆమోదించాల్సిన అవసరం ఉన్నది. జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే లాజిస్టిక్స్ సమస్య అడ్డంకిగా మారుతున్నట్టు విశ్లేషకులు చెబుతున్నారు. ఈవీఎం యంత్రాలతో పాటు వందశాతం వీవీప్యాట్స్ అందుబాటులో ఉంచడం అనేది పెద్ద సమస్యని అంటున్నారు. ఎన్నికల సామగ్రిని భద్రపరుచడానికి తగినన్ని గోడౌన్ల కూడా సమస్యగా మారింది. 15 ఏండ్లకోసారి ఈవీఎంలను మార్చాల్సి ఉంది. ఈవీఎంలలో 40% వరకు డెడ్‌లైన్ దాటినవేనని నిపుణులు చెబుతున్నారు. 2009 లోక్‌సభ ఎన్నికలకు వెయ్యి 115 కోట్లు, 2014లో 3వేల 870 కోట్లు ఖర్చు అయితే.. 2019లో ఈ ఖర్చు పది వేల కోట్ల రూపాయలకు పెరిగినట్లు అంచనా. ఇక శాసనసభ ఎన్నికల నిర్వహణను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఒక్కొక్క రాష్ట్రానికి రూ. 250 కోట్లు ఖర్చవుతుందనుకుంటే, మొత్తం 28 రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభ ఎన్నికలకు, స్థానిక సంస్థల ఎన్నికలకు కలిపి అయ్యే ఖర్చు పెద్దమొత్తంలో ఉండబోతోంది. జమిలి వల్ల లాభాలు చూస్తే.. తరచూ వచ్చే ఎన్నికల కోడ్ వంటి అడ్డంకులు తప్పడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వాలు దృష్టిసారించవచ్చు. ఎన్నికల వ్యయం, సిబ్బంది వినియోగం, నిర్వహణ భారం తగ్గుతుంది. ఓటింగ్ శాతం పెరుగుతుంది.

ఒకేసారి ఎన్నికల నిర్వహణతో ఓటు వేయడానికి ప్రజలు తరుచూ వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఉత్పాదకత పెరుగుతుంది.నష్టాలు కూడా ఉన్నాయి. భారత్ వంటి అత్యధిక జనాభా కలిగిన దేశంలో ఒకేసారి ఎన్నికలు కష్టం. పారదర్శకతపై అనుమానాలు కలుగొచ్చు. జమిలిపై రాజ్యాంగంలో ప్రస్తావన లేదు కాబట్టి, ఇప్పటికైతే ఇది రాజ్యాంగ విరుద్ధం. గడువులోపే ప్రభుత్వాలు పడిపోతే జమిలి లక్ష్యమే దెబ్బతింటుంది. అవిశ్వాసం ఎదుర్కొనే ప్రభుత్వాల విషయంలోనూ ఇది జరుగొచ్చు. జమిలితో జాతీయ పార్టీలకు మేలు జరుగొచ్చు. జాతీయ అంశాల ఆధారంగా అసెంబ్లీకి కూడా ప్రజలు ఓటేస్తే, ప్రాంతీయ పార్టీలు ఎన్నికల్లో దెబ్బతినే ప్రమాదం ఉంది. జమిలి నిర్వహణకు భారీగా సిబ్బంది, ఈవీఎంలు, వీవీప్యాట్లు అవసరం.

## సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ!!

మెదటిపేజీ తరువాయి

కొత్త ముఖాల జాబితా షార్ట్ లిస్ట్ చేసుకుని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో అధిష్టానం ముందు ఉంచారు. ఇప్పటికే రాహుల్ గాంధీని కలిసి కేబినెట్ విస్తరణపై చర్చించారు. తమ అనుచరులకు కేబినెట్ బెర్తులు ఇవ్వాలని అటు రేవంత్ రెడ్డి, ఇటు భట్టి విక్రమార్క పార్టీ హైకమాండ్‌కి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.. అయితే.. దీనిపై మళ్లీ రాహుల్ గాంధీతో చర్చించి ఫైనల్ గా నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.. సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో 11 మంది మంత్రులు ఉండగా ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మాత్రం ప్రాతినిధ్యం దక్కలేదు. ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం ఇంకా ఆరుగురు కొత్త వారికి కేబినెట్‌లో చోటుకి అవకాశం ఉంది. దీంతో కచ్చితంగా ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల వారికి కేబినెట్ విస్తరణలో బెర్త్ కచ్చితంగా దక్కే అవకాశం ఉంది. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాలకు మంత్రి పదవులతో పాటు మిగిలిన మరో రెండు పదవులు ఎవరికి ఏ జిల్లాకు దక్కుతాయనే ఉత్కంఠ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో నెలకొంది. అయితే.. కేబినెట్ విస్తరణలో మిగిలిన మంత్రి పదవుల భర్తీతో పాటు ఇప్పడు మంత్రులకు ఉన్న శాఖలు మార్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కేబినెట్ విస్తరణతో పాటు ఇప్పటికీ ఖాళీగా ఉన్న డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పోస్టులను కూడా భర్తీ చేస్తారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సీఎం, డిప్యూటీ సీఎం ఢిల్లీ టూర్ల నేపథ్యంలో సంక్రాంతి నుంచి పూర్తి సైన్యంతో సీఎం రేవంత్ రెడ్డి పాలన పరుగులు పెట్టించనున్నారని కాంగ్రెస్‌లో జోష్ కనిపిస్తోంది..

## పొరపాట్లకు తావులేకుండా సర్వే

మెదటిపేజీ తరువాయి

శ్రీనివాసరెడ్డి జిల్లా. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, సామాజిక సర్వే తదితర అంశాలపై సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు మంత్రి. ఈకార్యక్రమంలో సీఎం సలహాదారు, సీఎస్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31 లోగా పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. పరిశీలన చేసిన సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. దీనికి సంబంధించి ప్రతి 500 మందికి ఒక సర్వేయర్‌ను నియమించుకోవాలన్నారు. సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాక పోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ముందు రోజు రాత్రే ప్రజలకు సమచారం ఇవ్వాలని.. స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్లు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. దరఖాస్తుల విషయంలో పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాలన్నారు. సర్వే వివరాలపై ప్రతి రోజు కలెక్టర్లు సమీక్షించాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు, సలహాలకోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు మంత్రి.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ నిరంతర ప్రక్రియని.. ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నట్లు కలెక్టర్లకు మంత్రి పొంగులేని సూచించారు.

## ఛతీస్‌ఘఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

**బస్తర్, డిసెంబర్ 12ప్రజాక్షేత్రం:**

ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. దంతేవాడ, నారాయణపూర్ సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ అడవుల్లో భద్రతా సిబ్బంది మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టులు మరణించారు. గురువారం ఉదయం 3 గంటల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని బస్తర్ పోలీసులు వెల్లడించారు. కూంబింగ్‌లో నారాయణపూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగాల్ జిల్లా భద్రతా బలగాలతోపాటు డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. కాగా, నవంబర్ 30న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరులో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు కోసం జనవరి 27న
## వెయ్యి గొంతులు.. లక్ష డప్పులతో దండోరా

మెదటిపేజీ తరువాయి

రచయితలే నాయకత్వం వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ కోరుకునే శక్తులను ఎస్సీ వర్గీకరణను మద్దతిచ్చే శక్తులను భాగస్వాములు చేస్తాం అన్ని వర్గాల కళాకారులను ఈ కార్యక్రమంలోకి ఆహ్వానిస్తాం. ఈ కార్యక్రమం సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న నిలువెత్తు అంబెద్కర్ విగ్రహం ముందు నుండి వేయి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన ప్రారంభమై నెక్లెస్ రోడ్ మీదుగా బయలుదేరి సంజీవయ్య పార్క్ నుండి ట్యాంక్ బండ్ మీదుగా లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు ప్రదర్శన కొనసాగుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంత చేయడానికి మాదిగ కళాకారుల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రథయాత్రలు మొదలవుతాయి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 9 మంది కళాకారులను గుర్తించి వారికి కోటి రూపాయల బహుమతి 300 గజాల స్థలం ఇస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. ఆ తొమ్మిది మంది కళాకారులో మాల సామాజిక వర్గానికి చెందిన ఐదుగురికి గుర్తించడం జరిగింది. మాదిగ కళాకారులను గుర్తించడంలో ప్రభుత్వం వివక్షత చూపెట్టింది. తొమ్మిది మంది కళాకారులు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం కానీ మాదిగ కళాకారులను గుర్తించకపోవడం సరైంది కాదు తెలంగాణ ఉద్యమానికి ధూంధాం ద్వారా జీవం పోసిందే మాదిగ కళాకారులు తెలంగాణ కళాకారులు అంటేనే మాదిగలు అలాంటి మాదిగ కళాకారులను విస్మరించి తొమ్మిది మందిని ఎంపిక చేయడం అందులో మాదిగలు లేకపోవడం బాధాకరం.

అందేశ్రీ మాదిగ అని కొంతమంది ప్రచారం చేస్తున్నప్పటికీ ఆయన విశ్వనరుడను, నేను మాదిగ కాదు అని చెప్పుకున్నాడు. కళాకారుల ఎంపిక విషయంలో ప్రభుత్వం పున సమీక్ష చేసి మాదిగ కళాకారులను గుర్తించాలని కోరుతున్నాం. తెలంగాణ ప్రముఖులలో ప్రభుత్వం తెలంగాణ ఉద్యమం కోసం త్యాగం చేసిన ఎంతోమంది నేతలను విస్మరించింది. ముచ్చర్ల సత్యనారాయణ భూపతి కృష్ణమూర్తి లాంటి పోరాటయోధులను ప్రభుత్వం విస్మరించింది. అలాగే అమరవీరుల స్తూప రూప శిల్పి ఎక్కడ యాదగిరి రావును గుర్తించడాన్ని స్వాగతిస్తున్నాం కానీ ఎక్కా యాదగిరి రావు గారిని తక్షణమే శాసనమండలికి ఎంపిక చేసి సరైన గౌరవం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. తెలంగాణ ప్రభుత్వం గుర్తించిన కళాకారుల్లో, ప్రముఖుల్లో మహిళలకు స్థానం లేకపోవడం దారుణం తెలంగాణ ఉద్యమంలో కళాకారుల్లో పురుషులతో పాటు స్త్రీలు కూడా సమానంగా పాటలు పాడి ఉద్యమాన్ని ముందుకు నడిపించారు.

**వారికి సరైన గుర్తింపు ఇవ్వకపోవడం బాధాకరం.**

అలాగే తెలంగాణ ఉద్యమానికి ద్రోహాన్ని గుర్రైనప్పుడు ముందుకొచ్చి తెలంగాణ పోరాటాన్ని నడిపించిన టిఎన్ సదా లక్ష్మీ ని తెలంగాణ ప్రముఖుల్లో గుర్తించకపోవడం సరైన కాదు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని గతంలో కేసీఆర్ పెడితే అది తనలాగే ఉందని కెసిఆర్ కూతురు కవిత ఒప్పుకున్నారు కాబట్టి రేవంత్ రెడ్డి మరొక తల్లిని తీసుకురావాలని కొత్త విగ్రహం పెట్టించాడు అయితే ఆ విగ్రహం పెట్టిన రోజే ఆ తల్లిని చూస్తే చిన్నతనంలో వాళ్ళ అమ్మని చూసినట్టుగా ఉందని రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పాడు కనుక తెలంగాణ తల్లి విగ్రహం రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా వాళ్ళ తల్లి రూపమే ఉంది తప్ప మరొకటి కాదు. కేసీఆర్ పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని గాని రేవంత్ రెడ్డి పెడుతున్న విగ్రహం గానీ తెలంగాణ తల్లులుగా మేం అంగీకరించం..తెలంగాణ తల్లి అంటే చాకలి ఐలమ్మ మాత్రమే. అణగారిన వర్గాల తల్లుల జీవన విధానాలకు ప్రతిరూపంగా ఉండే తెలంగాణ తల్లి విగ్రహాన్ని మేమే స్థాపించుకుంటాం అని అన్నారు.

## అణు విద్యుత్ ఉత్పత్తిలో ముందున్నాం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 12ప్రజాక్షేత్రం:**

భారత అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గత దశాబ్ద కాలంలో 2014లో 4,780 మెగావాట్ల నుంచి 2024 నాటికి 8,081 మెగావాట్లకు చేరుకుందని కేంద్ర అణుశక్తి శాఖ మంత్రి జితేంద్ర సింగ్ బుధవారం లోక్‌సభలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2031-32 నాటికి అణుశక్తి సామర్థ్యం మూడు రెట్లు పెరిగి 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం తొమ్మిది అణు విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని, అనేక ఇతర ప్రాజెక్టులు ప్రీ-ప్రాజెక్ట్ దశలో ఉన్నాయని, అణుశక్తి సామర్థ్యాన్ని విస్తరించడంలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు. 10 అణు రియాక్టర్లకు పెద్ద మొత్తంలో ఆమోదం, పెరిగిన నిధుల కేటాయింపులు, ప్రభుత్వ రంగ సంస్థలతో సహకారం, పరిమిత ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో సహా అనేక కార్యక్రమాల వల్ల అణు విద్యుత్ ఉత్పత్తి పెరిగిందన్నారు. గడిచిన 60 ఏళ్లలో సాధించలేనిది, గత రెండు దశాబ్ధాల్లో సాధించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, రక్షణ రంగం వంటి వివిధ రంగాలలో అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెరిగిందని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే ఆయన థోరియంపై కూడా మాట్లాడారు. భారత్ దేశంలో 21 శాతం థోరియం నిల్వలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. భారత్ యురేనియంపై ఆధారపపడం తగ్గించాలని చూస్తుందని.. అందుకే భవానీ ప్రాజెక్టు ద్వారా థోరియం నిల్వలను అన్వేషిస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు.

గత 10 ఏళ్లలో భారతదేశం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు అయినట్లు, 2031-32 నాటికి మూడు రెట్లు పెంచాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. 2031-32, 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2014 తర్వాత రాజకీయ నాయకత్వం అందించి న ఎనేబుల్ పరిసరాలు కీలకంగా మారినట్లు వెల్లడించారు.

## కెమెరాకు చిక్కిన అరుదైన రెడ్ కింగ్ కోబ్రా..

- ప్రస్తుతం సోషల్ మీడియాలో రెడ్ కలర్‌కి సంబంధించిన కింగ్ కోబ్రా పాము వీడియో తెగ వైరల్ అవుతోంది.
- ఇలాంటి పాములు ఎక్కడ చూసి లేమని నెటిజన్స్ ఆశ్చర్యపోతున్నారు.
- ఇంతకీ ఈ వీడియోలో ముందో ఇప్పుడు తెలుసుకోండి.

**ప్రజాక్షేత్రం వెబ్ డెస్క్:**

భూమిపై వివిధ రకాల విషపూరితమైన పాములు నివసిస్తూ ఉంటాయి. అందులో చాలా వరకు అడవి ప్రదేశాల్లో ఉంటే.. కొన్ని మాత్రం అక్కడిక్కడ సంచారం చేస్తూ కనిపిస్తూ ఉంటాయి. పాములు వివిధ రకాలు అన్నట్లు..కొన్ని పాములు విషయం కలిగి ఉంటే, మరికొన్ని పాములు విషం లేనివిగా కూడా ఉంటాయి. మనం తరుచుగా చూసే పాములన్నీ విషం ఉన్నవే. ప్రస్తుతం సోషల్ మీడియాలో పాములకు సంబంధించిన వీడియోలే



ఎక్కువగా వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా కొన్ని జాతులకు సంబంధించిన వింత స్నేక్స్ వీడియోస్ చూసేందుకు చాలా మంది నెటిజన్స్ ఆసక్తి చూపుతున్నారు. అయితే ఇటీవలే సోషల్ మీడియాలో చాలా అరుదైన ఒక పాము మాములుగా వైరల్ అవ్వడం లేదు. దీనిని చూసిన నెటిజన్స్ పాములు ఈ రంగులో కూడా ఉంటాయా అన్ని ఆశ్చర్యపోతున్నారు.

## కోర్టులో మతపరమైన పిటిషన్ల నిరాకరణ

మెదటిపేజీ తరువాయి

ప్రతికూలంగా దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించి బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఆయనతోపాటు వివిధ పార్టీల నాయకులు జితేంద్ర అహ్వాద్, శరద్‌పవార్, మనోజ్ కుమార్ ఝా తదితరులు కూడా వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటన్నింటిపై నాలుగు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. కేంద్రం ప్రతిస్పందన తర్వాత ఇతర పార్టీలు రీజాయిండర్ దాఖలు చేయటానికి మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఆ తర్వాతే ఈ విషయంపై విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా ఈ అంశానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసుల్లోనూ ఎలాంటి తీర్పులు, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వరాదని అన్ని జిల్లా కోర్టులు, హైకోర్టులను దేశ అత్యున్నత న్యాయ స్థానం ఆదేశించింది. ఈ సందర్భంగా జ్ఞానవాపి, మధుర షాహీ ఈద్గా, సంభల్ మసీదు అంశాలను ప్రస్తావించింది. కేంద్రం తన స్పందనను తెలియజేసే వరకు ఈ అంశంపై నిర్ణయం తీసుకోలేమని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. 1991 ప్రార్థనా స్థలాల చట్టం ఏదైనా ప్రార్థనా స్థలాన్ని మార్చటాన్ని నిషేధిస్తుంది. అయితే 1947 ఆగస్టు 15న ఉన్న ఏ ప్రార్థనా స్థలం ఏదైనా అలాగే కొనసాగేందుకు అనుమతిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రార్థనా స్థలాల చట్టం 1991ని పరిశీలిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. అయితే విచారణ చేయకుండా ఆదేశాలు జారీ చేయరాదంటూ ఇచ్చిన సుప్రీంకోర్టు ఉత్తర్వులను హిందువుల తరపున న్యాయవాదులు వ్యతిరేకించారు.

## రైతుకు బేడీలు వేయడం అమానవీయం

మెదటిపేజీ తరువాయి

తాము అండగా ఉంటామని ప్రకటించారు. 'హీర్యా నాయక్‌తోపాటు లగచర్ల రైతులు రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం బాగాలేదని.. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయి' అని కేటీఆర్ వివరించారు. రైతుబిడ్డకు బేడీలు వేసి అన్యాయంగా.. అమానవీయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆసుపత్రికి తీసుకువచ్చింది. స్ట్రెచర్‌పై.. అంబులెన్స్‌లో తీసుకురావాల్సిన మనిషిని బేడీలు వేసి తీసుకువచ్చారు. ఇంతటి దుర్మార్గమైన అమానవీయమైన ప్రవర్తన క్షమార్హం కాదు' అని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. 'ఇలా చేయడం రాజ్యాంగంలోని 14, 16, 19 ఆర్టికల్స్ ప్రకారం వారి హక్కులను హరించడమే. కొత్త క్రిమినల్ చట్టం బీఎన్ఎస్ఎస్ ప్రకారం కూడా.. పోలీస్ మాన్యువల్స్, జైల్ మాన్యువల్స్ ప్రకారం అండర్ ట్రావెల్స్ ఖైదీల హక్కులను హరించడమే' అని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. 'హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించాలి.

గవర్నర్ కూడా ఈ అంశంపై విచారణకు ఆదేశించాలి' అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. 'రైతులను వేధిస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం జైపూర్‌లో విందులు.. వినోదాలలో జల్సాలు చేసుకుంటూ చిందులు వేస్తున్నారు. కానీ తెలంగాణ గిరిజన రైతులు మాత్రం జైళ్లలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు' అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి హృదయం ఉంటే గిరిజనుల పట్ల ప్రేమ ఉంటే వెంటనే కేసులు రద్దు చేయాలని రేవంత్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 'మేము చెప్పిందే నడవాలని అహంకారంతో రేవంత్ రెడ్డి ఆయన సోదరులు గిరిజన రైతన్నల ప్రాణాలు తీస్తున్నారు' అని ఆరోపించారు. 'నా మాట వినలేదు అనే ఏకైక కారణంతోనే లగచర్ల రైతులపై రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు' ని తెలిపారు. బేషజాలకు పోకుండా గిరిజన రైతులపై అక్రమ కేసులను వెనక్కి తీసుకొని జైలు నుంచి విడిపించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. 'రేవంత్ రెడ్డి మాత్రం కక్షపూరితంగా రైతులపై కేసులు పెట్టించారు. ఆయన అహంకారం దెబ్బతిన్నదని, ప్రతిష్టకు తీసుకొని అదే రోజు 17 మంది రైతన్నలను అరెస్ట్ చేయించారు' అని గుర్తుచేశారు. అదుపులోకి తీసుకున్న రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ టార్చర్ చేశారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు.

## ధరణి పోర్టల్ సేవలు తాత్కాలికంగా నిలిపివేత

మెదటిపేజీ తరువాయి

లోపాలు సరిచేసి 2024 ఆర్‌వోఆర్ చట్టం తెస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు. కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని 9వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదిస్తామన్నారు. ధరణి కొత్త యాప్, కొత్త చట్టం సామాన్యులకు చాలా ఉపయోగపడుతుందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రాత్రికి రాత్రే రద్దు చేసిందన్నారు. అయితే రెవెన్యూ గ్రామాలకు ఒక అధికారి ఉండాలనేది స్థానికులు అభిప్రాయం అన్నారు.భూముల నిర్వహణకు సంబంధించి తెలంగాణలో కొత్త చట్టం రాబోతుంది. ఇప్పటికే 'ది తెలంగాణ రికార్డ్ ఆఫ్ రైట్స్ బిల్-2024' ముసాయిదాను కూడా ప్రవేశపెట్టింది.

ఈ బిల్లుపై ప్రజాభిప్రా యాలను సేకరించారు. ఇప్పుడు జరగబోయే. అసెంబ్లీ సమావేశాల్లో ఆర్వోఆర్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. ఈ ముసాయిదా బిల్లు పేర్కొన్న వివరాల ప్రకారం.. ప్రతి భూకమతానికి తాత్కాలిక, శాశ్వత భూధార్ (ప్రత్యేక గుర్తింపు సంఖ్య) ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుత రికార్డులను పరిశీలించి తాత్కాలిక సంఖ్య ఇస్తారు. సర్వే చేసిన తర్వాత శాశ్వత భూధార్ కేటాయిస్తారు. 2020లో తీసుకొచ్చిన ఆర్వోఆర్ చట్ట ప్రకారం చాలా ఇబ్బందులు ఉన్నాయి. అప్పీల్, రివిజన్ వ్యవస్థలు లేక పోవటంతో భూ యజమానులకు అనేక సమస్యలు ఏర్పడ్డాయి. కలెక్టర్లకు ఎక్కువ అధికారాలు ఉండటంతో క్షేత్రస్థాయిలోని అధికారులు ఏం చేయలేని పరిస్థితి ఉండేది. అయితే కొత్త చట్టంలో మూడంచెల అప్పిలేట్ అథారిటీల ను నియమించనున్నారు. తహసీల్దారు, ఆర్డీవోల మ్యుటేషన్లపై అభ్యంతరా లను స్వీకరించే అవకాశం ఉంది.ఆర్వోఆర్ రికార్డుల్లో తప్పులుంటే వాటిపై మొదటి అప్పీలుపై రివిజన్ అధికారాలు కలెక్టర్ లేదా అదనపు కలెక్టర్‌కు ఇవ్వనున్నారు, ఇక రెండో అప్పీలుపై సీసీఎల్ఏకు, మూడో అప్పీలుపై ప్రభుత్వానికి చేసుకునే వీలు ఉంటుంది. కొత్త చట్టం ద్వారా పహాణీలను కూడా అప్డేట్ చేస్తారు. ఇందుకు సంబంధించి డిసెంబర్ 16వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో పూర్తిస్థాయిలో క్లారిటీ రానుంది.

## సీఎం రేవంత్ రెడ్డి డిల్లీ పర్యటన

**న్యూఢిల్లీ,డిసెంబర్ 12 ప్రజాక్షేత్రం:**


సీఎం రేవంత్ రెడ్డి డిల్లీ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో సీఎం రేవంత్ భేటీ అయ్యారు.

అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కూడా రేవంత్ రెడ్డి కలిశారు. దిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు సీనియర్ నేతలను కూడా ఆయన కలిసే అవకాశం ఉంది. పీసీసీ కార్యవర్గం ఎంపిక, మంత్రివర్గ విస్తరణ అంశాలపై అధిష్ఠా నంతో చర్చించే ఛాన్స్ ఉంది. రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీల తో ఇవాళ రాత్రి రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించి పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిన అంశాలపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది.

# అమరావతికి క్యూ కడుతున్న తాజ్, ఒబెరాయ్!

- కూటమి సారథి,సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రపంచ ప్రఖ్యాత నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతున్న నేపథ్యంలోబిప్రఖ్యాత సంస్థలు రాజధానికి వస్తున్నాయి.





**అమరావతి 12 డిసెంబర్ ప్రజాక్షేత్రం**

దేశంలోనే అత్యంత ప్రఖ్యాతి పొందిన హెూటళ్లు ఏవైనా ఉన్నాయంటే అవి తాజ్, ఒబెరాయ్ హెూటళ్లే! ప్రపంచ ప్రఖ్యాత అధునాతన వసతులతో ఆతిథ్య రంగానికే తలమానికంగా నిలిచే ఈ హెూటళ్లకు పెద్ద పేరేఉంది. అటువంటి హెూటళ్లు.. ఇప్పుడు ఏపీ రాజధాని అమరావతికి 'క్యూ' కడుతున్నాయి. కూటమి సారథి,సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రపంచ ప్రఖ్యాత నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతున్న నేపథ్యంలో ప్రఖ్యాత సంస్థలు రాజధానికి వస్తున్నాయి. ఇప్పటికే ప్రఖ్యాత విద్యాసంస్థలు, వైద్య సంస్థలు కూడా రాజధానిలో నిర్మాణాలకు రెడీ అయ్యాయి. ప్రస్తుతం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమరావతిని పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉండడం.. ఈ పదవీ కాలంలోనే అమరావతి నిర్మాణాలను కంప్లీట్ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ప్రధాన సంస్థలు.. ఇప్పుడు రాజధానివైపు చూస్తున్నాయి. ఇప్పటికే రాజధాని నిర్మాణానికి 26 వేల కోట్ల రూపాయలు కేటాయించి నిర్మాణాలపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలో పలు కంపెనీలను ఆహ్వానించేందుకు సీఎం చంద్రబాబు కూడా ఆసక్తి చూపిస్తున్నారు.లి ఈ క్రమంలో పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు.. ఇప్పటికే అమరావతిలో భూములు కేటాయించారు. ఈ పరంపరలో ఇప్పుడు మరికొన్ని టాప్ కంపెనీలు కూడా.. రాజధానిలో ఏర్పాటు చేసేందుకు ఉత్సాహం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో తమకు కూడా భూములు కేటాయించాలని కోరుతున్నాయి. వీటిలో రైల్వే విభాగానికి చెందిన ఐఆర్ సీటీసీ, అదేవిధంగా భారత దేశంలో ఆతిథ్య రంగానికి తలమానికంగా ఉన్న ఇండియన్ హెూటల్స్ కంపెనీ లిమిటెడ్(తాజ్ గ్రూప్), ఒబెరాయ్, అదేవిధంగా ప్రఖ్యాల రియల్ ఎస్టేట్ కంపెనీ రహేజా వంటివి ఉన్నాయి. తాజ్ గ్రూప్‌నకు ఇప్పటికే విశాఖ పటనంలో ఒక హెూటల్ ఉంది. ఈ క్రమంలో మరో పెద్ద హెూటల్‌ను అమరావతిలో ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న పనులను గమనిస్తున్న ఈ సంస్థ.. అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా మారుతుందని భావిస్తోంది. దీంతో తమకు కూడా ఇక్కడ స్థలం ఏర్పాటు చేయాలని కోరుతోంది. లగ్జరీ హెూటల్‌ను నిర్మించేందుకు వీలుగా 10 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరినట్టు తెలిసింది. అదేవిధంగా ఒబెరాయ్ హెూటల్స్ కూడా.. అమరావతిపై ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ క్రమంలో తమకు కూడా 10 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరినట్టు తెలిసింది. ఒబెరాయ్ ఇప్పటికే కడప జిల్లాలో పర్యాటక ప్రాజెక్టును నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పుడు తన సంస్థలను అమరావతి వరకు విస్తరించాలని భావిస్తోంది. ఇక, నిర్మాణ రంగానికి చెందిన రహేజా గ్రూప్ కూడా అమరావతిపై ఆసక్తి చూపుతోంది. జాతీయ, అంతర్జాతీయ ప్రాజెక్టులతో రహేజా గ్రూప్ పేరు మార్మోగుతున్నవిషయం తెలిసిందే. అమరావతిలో తమకు 5 ఎకరాలను కేటాయించాలని.. ఈ నగరం నుంచి తమ కార్యకలాపాలను కొనసాగిస్తామని ఆ సంస్థ సర్కారుకు విన్నవించింది. అదేవిధంగా ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్(ఐఆర్ సీటీసీ) కూడా తమకు 3 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరింది. ఈ క్రమంలో ఆయా సంస్థలకు భూములు కేటాయించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి అథారిటీ(సీఆర్ డీఏ) దృష్టి సారించినట్టు తెలిసింది.

## సేంద్రియ వ్యవసాయోత్పత్తులను వినియోగిస్తే సంపూర్ణ ఆరోగ్యం మన సొంతం

**విశాఖపట్నం, డిసెంబర్ 12(ప్రజాక్షేత్రం):**



ఎరువులు, పురుగు మందులు వినియోగించకుండా కేవలం గో ఆధారిత ప్రకృతి వ్యవసాయం తోనే పండించిన సేంద్రియ వ్యవసాయోత్పత్తులను వినియోగించే వారికి సంపూర్ణ ఆరోగ్యం సొంతం అవుతుందని విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పేర్కొన్నారు. ఈ నెల 12వ తేదీ గురువారం నుంచి 15వ తేదీ ఆదివారం వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 5వ విశాఖ ఆర్గానిక్ మేళా 2024ను ఆయన జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్ తో కలసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు, పురుగు మందుల వినియోగంతో విషపూరితంగా మారిన వ్యవసాయోత్పత్తుల వినియోగాన్ని తగ్గించి, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ దారులు పండించిన వ్యవసాయోత్పత్తులను వినియోగిస్తే సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందన్నారు. ఆ విధంగా పంటలు పండించే రైతులను వినియోగదారులు బాగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో విషపూరిత పురుగు మందులు రసాయనాలు వినియోగించి పండించే వ్యవసాయోత్పత్తుల వల్లే చాలా వ్యాధులు వస్తున్నాయన్నారు. వీటిని వినియోగించకుండా కేవలం సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలను వినియోగిస్తే ప్రజారోగ్యం బాగా మెరుగవు తుందన్నారు. గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షుడు వర్మ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న ఆర్గానిక్ మేళాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని, ఆ ప్రోత్సాహంతోనే ఇప్పుడు 5వ విశాఖ ఆర్గానిక్ మేళాను నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్నా మన్నారు. మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ ఈ ఆర్గానిక్ మేళాలో ప్రకృతి వ్యవసాయదారుల సదస్సు, మీ ఆరోగ్యం మీ చేతుల్లో కార్యక్రమం, ఆహార ప్రాసెసింగ్ పద్ధతులు, మిద్దె తోటల కార్యక్రమం నిర్వహిస్తా మన్నారు. సభ్యులు ఎంఎస్ఎన్. రాజు మాట్లాడుతూ ఈ సదస్సులో ఆయుర్వేద వైద్య సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటుగా పలు ఉచిత వైద్య సేవలు అందిస్తా మన్నారు. గిరిజన పోడు వ్యవసాయోత్పత్తులు, సేంద్రియ విత్తనాలు, ఎరువులు తదితర ఆర్గానిక్ వస్తువులను ప్రదర్శిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రీన్ క్లైమేట్ రత్నం మాట్లాడుతూ గాలి, నీరు, నేల, తదితర ప్రకృతి వనరులన్నీ కలుషితం కాకుండా రక్షించి భావి తరాలకు వాటిని సురక్షితంగా అందించాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ కిసాన్ సంఘ్ నేషనల్ సెక్రటరీ జలగం కుమార స్వామి, ప్రకృతి ప్రేమికులు ఇంటూరి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం"కప్-2024 మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభించిన ప్రజల మనిషి రాజన్న

**చౌటుప్పల డిసెంబర్. 12(ప్రజాక్షేత్రం).**




పట్టణ కేంద్రంలోని తంగడిపల్లిలో డా,ముస్కు మధుసూదన్ రెడ్డి కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రాంగణంలో %CM% %Cup%-2024 మండల స్థాయి క్రీడోత్సవాల కార్యక్రమాలు ప్రారంభించారు మున్సిపల్ చైర్మన్ గౌరవ శ్రీ వెన్ రెడ్డి రాజు గారు వారు మాట్లాడుతూ...విద్యార్థి దశ నుండి క్రీడల్లో పాల్గొనడంతోటి విద్యార్థులకు మంచి నైపుణ్యతతో పాటు ఆరోగ్యం కుదుటపడనికి క్రీడోత్సవాలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు క్రీడోత్సవాలలో పాల్గొని ఆరోగ్యంగా



ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సీఎం కప్పు అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది మున్సిపల్ మరియు మండల పరిధిలోని విద్యార్థులు అందరూమండల స్థాయిలో గెలుపొంది జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో గెలుపొంది మీరు మీ సత్తా చాటాలని అన్నారు. విద్యార్థులకు భోజన సౌకర్యం మరియు జిల్లాస్థాయిలోకి వెళ్లడానికి బస్సు సౌకర్యం చైర్మన్ గారు కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో MRO హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ కె.నరసింహా రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, MEO గురువా రావ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్స్ బండమీద మల్లేష్, ఆలె నాగరాజు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి: ముస్లిం పెద్దలు

**ఆళ్లగడ్డ డిసెంబర్ 12 ప్రజాక్షేత్రం న్యూస్**



అడవిలో ఉన్న చెట్లకు లెక్క ఉంది ఊర్లో ఉన్న కుక్కలకు లెక్క ఉంది కానీ ఈరోజు మన ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మైనార్టీ సోదరులు ఎంతమంది ఉన్నారన్న కనీస లెక్కలు కూడా లేవని ముస్లింల పరిస్థితి ముస్లిం జనాభా యొక్క సమాచారం గురించి ముస్లిములకు ఇస్తున్న ప్రాముఖ్యత గురించి రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న విధానాలు ఈ ఒక్క విషయంతోనే తెలుసుకోవచ్చని కాంగ్రెస్ పార్టీ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి బరగుడ్ల హుస్సేన్ భాషా పేర్కొన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని శోభ నాగిరెడ్డి కాలనీలో గల మక్కా మసీదు నందు బుధవారం రాత్రి జరిగిన ముస్లిం సంఘాల సమావేశంలో పలువురు ముస్లిం సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న నల్ల చట్టాలపై వారు చర్చించారు. ముఖ్యంగా వక్ఫ్ బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అమలు చేయాలనుకుంటున్న నల్ల చట్టంపై తీవ్రంగా చర్చించారు. ఈనెల 15న ఆదివారం రోజు సాయంత్రం నాలుగు గంటలకు కడపలో ఉలమా ఏ హింద్ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ఆళ్లగడ్డ నియోజకవర్గం నుంచి ముస్లిం సోదరులందరూ ఈ సమావేశంలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణ, జాతీయ ఐక్యత, దేశ ప్రజల సమానత్వం, దేశాభివృద్ధి కోసం జరిగే ఈ సభను ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు ఒక విధిగా, బాధ్యతగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం ముస్లింల పట్ల అనుసరిస్తున్న విధానాలకు గలమెత్తి నిరసించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష, ఏఎన్ఆర్2 మహబూబ్ హుస్సేన్, షేర్ షాషావలి, మెకానిక్ నూరు భాష, గౌస్ పీర్, మండి షర్ఫుద్దీన్, షరీఫ్, రఫీ, కలాం, బ్యాటరీ బాజాన్, మానవ హక్కుల సంఘం నాయకుడు న్యాయవాది గౌస్, మక్కా మసీదు ప్రెసిడెంట్ కాలేశా గారి భాష, మస్తాన్, బర్కాత్ బాబా, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బరగొడ్ల హుస్సేన్ భాష, ఉలమాల సంఘం ప్రతినిధులు హసన్, మౌలానా రఫీ, జమీయతే హిందూ సంస్థ ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు.

## ఘంటసాల గానోత్సవాలను జయప్రదం చేయాలి

- ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, డిసెంబర్ 12(ప్రజాక్షేత్రం):**

అమర గాయకుడు ఘంటసాల 102 వ జయంతి సందర్భంగా 14 నుంచి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న గంటసాల గానోత్సవాలను విజయవంతం చేయాలని దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ కోరారు. వీటికి సంబంధించిన వివరాలతో రూపొందించిన వాల్ పోస్టర్ ను గురువారం ఉదయం శివాజీ పాలెం సవేరా ఫంక్షన్ హాల్లో ఆవిష్కరించి మాట్లాడారు. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ ఈ నెల 14, 15 తేదీల్లో డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో రోజు సాయంత్రం 6 గంటలకు ఘంటసాల సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14 న ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్, సినీ నిర్మాత, ఉపకార్ ట్రస్ట్ కంచర్ల అచ్యుత రావు, సినీ హీరో ఉపేంద్ర బాబు, 15 వ తేదీన పోలీసు కమీషనర్ శంఖబ్రత బాగ్, హైకోర్టు న్యాయవాది ఎస్ కె మహంతి హాజరవుతారని వివరించారు. సోమేశ్ సంగీత నిర్వహణలో జరిగే సంగీత విభావరి లో ప్రముఖ గాయకులు ఘంటసాల గీతాలు ఆలపిస్తారని చెప్పారు. కార్యక్రమంలో కళారంగ ప్రముఖులు జి. త్యాగరాజన్, వీరేంద్ర యాదవ్, పిన్నింటి ఆదిమూర్తి పాల్గొన్నారు.

## అవంతి శ్రీనివాస్ మాజీమంత్రి కామెంట్స్



**విశాఖపట్నం, డిసెంబర్ 12(ప్రజాక్షేత్రం):**

వైసీపీకి,పార్టీ సభ్యత్వానికి,భీమిలి నియోజక వర్గం సమన్వయకర్త పదవికి రాజీనామా చేసిన అవంతి శ్రీనివాస్ రాజకీయాలతో కుటుంబానికి కూడా దూరంగానే ఉన్నాను వ్యక్తిగత కారణాల దృష్ట్యా కారణాల రాజీనామా చేస్తున్నాను కొంతకాలం రాజ కీయాలకు దూరంగా ఉంటాను ఎవరి మీద విమర్శలు చేయాల్సిన అవసరం లేదు రాజకీయాల్లోకి ప్రజాసేవ చేద్దా మని వచ్చాను సేవ చేశాను సంపాదించాలని ఆలోచన ఏనాడు లేదు భీమిలి నియోజక వర్గంలో ప్రజలకు సేవ చేసిన ప్రతి ఇంటిని టచ్ చేశాను నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేశాను ప్రజా తీర్పు ను ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన అవసరం ఉంది ఎవరు మీద నెపం నెట్టాల్సిన అవసరం లేదు రాజ ధాని చెప్పిన ప్రజలకు అనేక పథకాలు ఇచ్చిన అభివృద్ధి చేసిన ఎందుకు ఇలా జరిగిందనేది విశ్లేషణ చేసుకోవాల్సిన అవసరం ఉంది స్థానికంగా ఉన్న వారిని కాకుండా పైన ఉన్న వారిని చూసి నిర్ణయం తీసుకున్నారని భావి స్తున్నాను నా హయంలో నేనె లాంటి అవినీతి చెయ్యలేదు అవి నీతిని ప్రోత్సహించలేదు ఈ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం పాటు సమయం ఇవ్వాలి వారి ఆరు నెలల నుంచి ఆందోళన నిరసనలు అంటే కార్యకర్తలు నేతలు ఇబ్బంది పడతారు వైసిపి హయాంలో కార్యకర్తలు నేతలు ఇబ్బందులు పడ్డారు అంతా వాలంటీర్నే నడిపించారు కొత్త ప్రభుత్వానికి సమయం ఇవ్వ కుండా ఇప్పుడు నేతలు అందరిని ఒకసారి రోడ్డు ఎక్కండి అంటే ఎంతవరకు సమంజసం బ్రిటిష్ వారు నిర్ణయాలు తీసుకుని ఇక్కడ ఇంప్లిమెంట్ చేసే విధంగా అక్కడ నిర్ణయాలు తీసుకుని ఇక్కడ ధర్నాలు చేయండి సమంజసం కాదు రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న మాట నిజం రాష్ట్రం విడిపోయిన తర్వాత, తెలంగాణలో స్థిరమైన ప్రభుత్వం ఉంది కాబట్టి అభివృద్ధి చెందింది మన రాష్ట్రం అభివృద్ధి చెందలేక పోయింది ఎమ్మెల్యేలు కావచ్చు సీఎంలు కావచ్చు ఎన్నికల ముందు ఒక ఆకాంక్షిప్తం ఆ సీట్లోకి వచ్చిన తర్వాత ఆకాంక్షలు నెర వేర్చకపోతే ఇబ్బందులు వస్తాయని అన్నారు.

## గ్రామపంచాయతీలలో అభివృద్ధి అవగాహన సదస్సు

- ప్రభుత్వం చేపట్టిన సుస్థిర అభివృద్ధి కార్యక్రమాలు
- మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం శ్రీనివాసులు అధ్యక్షతనలో




**ఓర్వకల్ 12 డిసెంబర్ ప్రజాక్షేత్రం**



ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా వివిధ శాఖల ద్వారా గ్రామపంచాయతీలో అభివృద్ధి గ్రామపంచాయతీ సర్పంచులు గ్రామ సచివాలయ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించిన నిమిత్తము శ్రీ యం శ్రీనివాసులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన శిక్షణ కార్యక్రమం కు శ్రీయుత జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగినది. పేదరిక నిర్మూలన ఆరోగ్య కర గ్రామాలు, మహిళా మరియు శిశువు సంరక్షణ, క్లీన్ అండ్ గ్రీన్ గ్రామాల పై మండల రోసోర్స్ పర్సన్ శ్రీ గోపాల్ ఉప్పలపాడు పంచాయతీ కార్యదర్శి శ్రీమతి నజీమా ఐ సి డి యస్ సువరవైజర్, శ్రీ ఎం శ్రీనివాసులు ఏ ఇ ఆర్డబ్ల్యూఎస్ వారు శిక్షణ ఇవ్వడం జరిగింది, ఈ శిక్షణ కార్యక్రమం లో వివిధ శాఖల మండల అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## వలిగొండ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల



**వలిగొండ. డిసెంబర్ 12 (ప్రజాక్షేత్రం)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 లో భాగంగా వలిగొండ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలోని మండల స్థాయిలో నిర్వహించిన వాలీబాల్. కొక్కో. మరియు కబ్బడి. పోటీలు జరిగినాయి ఇందు లో మోడల్ స్కూల్ విద్యార్థులు వాలీబాల్. కోకో. బాల బాలికలు మొదటి బహుమతి మరియు కబ్బడి బాలికలు. ద్వితీయ బహుమతి పొందారని మోడల్స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ జి ఐలయ్య విలేకరులకు ఒక ప్రకటనలో తెలియజేశారు వీరిని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రహీ సున్నీసబేగం . మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## మర్పల్లి మండల ఉపాధ్యాయ నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది..



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 ( ప్రజాక్షేత్రం):**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మర్పల్లి మండల శాఖ నూతన కార్యవర్గ ఏంపిక మరియు కార్యవర్గ ప్రమాణ స్వీకరణ కార్యక్రమ అధ్యక్షత వహించిన జిల్ల అధ్యక్షుడు అంజిరెడ్డి , కోట్పల్లి మండల అధ్యక్షులు ముత్యం రెడ్డి గారు అదేవిధంగా రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులు లక్ష్మీకాంతరావు గారి ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్ను కోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా కేశవులు గఅదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ ని, గౌరవ అధ్యక్షులుగా రాఘవేందర్ గారి ని, మండల ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ గారిని, కే .శోభ రాణి ని, కోశాధికారిగా హరికృష్ణ ,కార్యదర్శులుగా ఎస్ రాణి ,యశోద, బాలమణి ,మీనా, పి.రామ కృష్ణ.జిల్ల కార్యవర్గ సభ్యులగా సరిత గారు,మండల కార్యవర్గ సభ్యులగా గోవర్ధన్ గారు ,అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులుగా సంపత్ కుమార్ సార్ ని, జిల్లా కార్యదర్శిగా జి రమేష్ సార్, %జీ%. శోభారాణిని, మండల మీడీయ కన్వీనర్ గా యం వీరేశం గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# లగచర్ల రైతుకు బేడీపై సీఎం రేవంత్ సీరియస్

**హైదరాబాద్, డిసెంబర్ 12 (ప్రజాక్షేత్రం):**

లగచర్ల రైతుకు బేడీల ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. రైతు హీర్యా నాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆస్పత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి అధికారులను ఆరా తీశారు. రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సిన అవసరం ఏంటని అధికారులపై సీఎం ఫైర్ అయ్యారు. ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి చర్యలను సహించేదిలేదని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్ల, పోలేపల్లిలో ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై గ్రామస్తులు దాడికి పాల్పడం సంచలనంగా మారింది. ఈ ఘటనలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, ప్రధాన నిందితుడు సురేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అలాగే కలెక్టర్‌పై దాడికి పాల్పడిన కొందరు లగచర్ల రైతులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో రైతు హీర్యా నాయక్ ఒకరు. ఈ రైతు ప్రస్తుతం కంది సెంట్రల్ జైలులో ఉన్నాడు. అయితే గత రాత్రి బుధవారం హీర్యాకు ఛాతిలో నొప్పి రావడంతో అతడిని జైలు అధికారులు సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈరోజు కూడా మరోసారి వైద్య పరీక్షల నిమిత్తం హీర్యా నాయక్‌ను సంగారెడ్డి జనరల్ ఆస్పత్రికి జైలు అధికారులు తీసుకొచ్చారు. అయితే ఆస్పత్రికి తీసుకువస్తున్న సమయంలో హీర్యా నాయక్ చేతికి బేడీలు ఉన్నాయి. బేడీలతోనే హీర్యా నాయక్‌ను పోలీసులు సంగారెడ్డి ఆస్పత్రికి తీసుకొచ్చారు. అంతేకాకుండా బేడీలతో రైతుకు చికిత్స అందజేశారు. ఇప్పుడు ఇది రచ్చకు దారి తీసింది. రైతును బేడీలతో ఎలా తీసుకువస్తారంటూ పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ బేడీల అంశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి చేరడంతో సీఎం సీరియస్ అయ్యారు. వెంటనే విచారణ జరిపి నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**హీర్యా నాయక్ ఆరోగ్య పరిస్థితిపై**

హీర్యా నాయక్ ఆరోగ్య పరిస్థితిపై సంగారెడ్డి జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ అనిల్ మీడియాతో





మాట్లాడుతూ.. హిర్య నాయక్‌కి రాత్రి ఛాతిలో నొప్పి రావడంతో కంది జైల్ ఆస్పత్రికి తీసుకువచ్చారు రాత్రే ఈసీజీ తీశాం నార్మల్‌గా ఉందని అన్నారు. ఈరోజు ఉదయం మళ్లీ కొన్ని చెక్ అప్‌ల కోసం ఆస్పత్రికి రమ్మని చెప్పమన్నారు. ఉదయం కూడా 2డీ ఈకో, ఈసీజీతో పాటు మిగతా కొన్ని పరీక్షలు చేశామని.. అన్ని నార్మల్‌గానే ఉన్నాయన్నారు. కార్డియాక్‌వలుషేన్ కోసం గాంధీకి రెఫర్ చేశామని.. ప్రస్తుతం వీర్యనాయక్ స్టేబుల్ గానే ఉన్నారని చెప్పారు.. అయిన కూడా సేఫ్ సైడ్ కోసం, కార్డియాలజిస్ట్ ఒపీనియన్ కోసం గాంధీకి రిఫర్ చేశామని అన్నారు. ఇప్పటి వరకు తాము చేసిన ఈసీజీ,2డీ ఈకో టెస్టులో అన్ని నార్మల్ గానే ఉన్నాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ అనిల్ తెలిపారు.

### విశ్వహిందూ పరిషత్ మహానంది కండ
## ముఖ్య కార్యకర్తల సమావేశం



**డిసెంబర్12 సిరివెళ్ల ప్రజాక్షేత్రం న్యూస్**

సిరివెళ్ల మండల పరిధిలోని గోవింద పల్లె గోవిందానంద ఆశ్రమం నందు మహానంది కండ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 2025 జనవరి 5వ తారీఖు విజయవాడలో జరిగే హైందవ శంఖారావం గురించి ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్క హిందూ కుటుంబాన్నికి తెలిసే విధంగా కరపత్రం స్టిక్కర్ అందజేయాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నంద్యాల కర్నూల్ విభాగ్ సహకార్యవాక రామాంజనేయులు మాట్లాడుతూ ప్రపంచానికి జ్ఞానాన్ని ప్రసాదించే దేశం మనది. ధర్మాన్ని రక్షించడానికి ధర్మ రక్షకులుగా బాధ్యతగా పనిచేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు వైవి రామయ్య, సిరివెళ్ల ప్రకండ సహకార దర్శి నాగమల్లేశ్వర్ రెడ్డి, బజరంగదళ్ నంద్యాల జిల్లా సంయోజక్ నాగిరెడ్డి, సాహసంయోజక్ రాజశేఖర్ రెడ్డి, సిరివెళ్ల ప్రకండఉపాధ్యక్షుడు పార్వతీశం, బజరంగ్ ప్రకండ సంయోజక్ చంద్ర, కాశయ్య, నిరంజన్, శివ ప్రసాద్, రమణ, ప్రసాద్ తదితర కార్యకర్తలందరూ పాల్గొన్నారు.

## కష్టపడి పండించిన పంట నేలపాలు రైతు ఆవేదన..



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్12( ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లా కోటుపల్లి మండలం కంకణాలపల్లి గ్రామంలో బుధ వారం సాయంత్రం 5:30నిముషాలు సమయంలొ ఒక రైతుకు ఎన్నడూ చూడని గోరం జరిగింది
అదికూడా ప్రక్క పొలం రైతే ఈగతుకానికి పాళ్ళు పడ్డాడు వివరలోకలేతే సర్వే నంబర్ 118/2 దీపికరెడ్డి తండ్రి చిన్న పట్లో లా గోపాలరెడ్డికి చెందిన ఒకేకరం భూమిలొ కంది పంటావేశారు కంది చా లా చక్కగా కసింది పంట చేతికి వచ్చే సమయానికి తన పొలం పక్కన రైతు అయినా నాసన్పల్లి రాజేందర్ రెడ్డి అయన భార్య నాసంపల్లి లక్ష్మి ట్రాక్టర్‌తో పంటను నిర్దాక్షణంగా దున్నీ పడేశారు ఆవిషయం పొలం యాజ మినికి నిన్న సాయంత్రం అటునుండి వెళుతున్న కూలీలు చుసి ఫోన్ చేసారు అదివిన్న గోపాల్ రెడ్డి పొలానికి వెళ్లి చూసి లభోడిబో మని ఎదను బదుకు న్నాడు.నాకష్టం మాటిపాలు అయింది అని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ రైతుకు వెంటనే నాయ్యం చేయాలి. అని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుడు నరసింహులు పైన దాడి అమానుషం

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్**

**పెద్దేముల్ డిసెంబర్ 12(ప్రజాక్షేత్రం):**

పెద్దెముల్ మండల పరిధిలోని జనగాం గ్రామానికి చెందిన చాక లి నరసింహులు పైన దాడి అమానుషమని సిఐటియు వికారా బాద్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం పెద్దే ముల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆయా గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న జనగాం గ్రామంలోని చాకలి నరసింహులు అనే గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ పైన అదే గ్రామానికి చెందిన గుట్ట కాడి యాదప్ప మరియు కుటుంబ సభ్యులందరూ కలిసి నర్సింలు పైన విచక్షణ రహితంగా ఏకధాటిగా దాడి చేయడం సిగ్గుచేటని దుయ్యబట్టా రు. చాలీచాలని జీతాలతో గ్రామానికి సేవలందిస్తున్న ఒక కార్మి కుడి పైన దౌర్జన్యంగా ఇంటి మీదికి వెళ్లి దాడి చేయడం ముమ్మా టికి తప్పు అని ఆక్షేపించారు. నిత్యం గ్రామంలో తిరిగి గ్రామాన్ని



పరిశుభ్రంగా ఉంచడం దుర్వాసనను సైతం భరించి తన ప్రాణాలను లెక్కపెట్టకుండా గ్రామానికి సేవలు అందిస్తున్న ఒక కార్మికుడి పైన దాడి చేయడం బాధాకరమని అన్నారు. ఎవరైతే దాడి చేశారు అట్టి వ్యక్తుల పైన చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితునికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యులరైజేషన్ చేయాలని కాంట్రాక్టు విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక యూనియన్ మండల అధ్యక్షుడు అంబరప్ప, ఉపాధ్యక్షుడు మల్లేశం, కార్మికులు శ్రీనివాస్ సంగప్ప నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మురళీ కృష్ణంరాజు చారిటబుల్ ట్రస్ట్‌లోగో ఆవిష్కరించిన చిన్న జీయర్ స్వామి

**ప్రత్తిపాడు, డిసెంబర్ 12 (ప్రజాకేత్రం ప్రతినిధి)**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఆంధ్రా భద్రాద్రి క్షేత్రానికి శ్రీరామ పాదుకల పట్టాభిషేకం పూజ నిమిత్తం విచ్చేసిన ప్రముఖ ఆధ్యా త్మిక గురువు చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రముఖ వ్యాపారవేత్త అనంతపల్లి శ్రీనివాస్ ఇంట్లో ముదునూరి మురళీ కృష్ణం రాజు ఛారిటబుల్ ట్రస్ట్ లోగో ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. మానవసేవే మాధవ సేవ అని నమ్మి పలు సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తున్న ముదు నూరిని చిన్న జీయర్ స్వామి అభినందించారు. ఈ సందర్భంగా మురళి కృష్ణంరాజు మాట్లాడుతూ వేద గురువు చిన్న జీయర్ స్వామి చేతుల మీదగాలోగో ఆవిష్కరించడం ఎన్నో జన్మల పుణ్యంగా భావిస్తున్నామన్నారు. ఈ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు అండగా నిలవబోతున్నామని అన్నారు. విద్య, వైద్యం,అన్నదానం, నిరుపేదలకు వస్త్ర దానం, పేదలకు కళ్యా




ణానికి ఆర్థిక సహాయం,పేద దివ్యాంగులకు అవసరాల నిమిత్తం సహాయం మొదలగు కార్యక్రమాలు చేపడుతున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బొల్లు నాగేశ్వర రావు,జువ్వల దొరబాబు,యాళ్ల యేసు, మాగాపు శివ,ఎంఎంఆర్ సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్‌కు నిరసన సెగ

- తాండూర్‌లోని బాలికల వసతి గృహానికి వచ్చిన జిల్లా కలెక్టర్
- పభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన బీఆర్ఎస్ నేతలు
- మూడు రోజుల క్రితం అస్వస్థతకు గురైన 16 మంది బాలికలు

**తాండూరు డిసెంబర్ 12 (ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు మరోసారి నిరసన సెగ తగిలింది. తాండూర్ లోని గిరిజన బాలికల వసతి గృహంలో బాలికలకు వైద్య చికిత్స పరిశీలనకు జిల్లా కలెక్టర్ వచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతరేకంగా బీఆర్ఎస్ నేతలు,



కార్యకర్తలు నినాదాలు చేశారు. అనారోగ్యానికి గురైన బాలికలకు ఆసుపత్రిలో చికిత్స అందించాలని బీఆర్ఎస్ నేతలు కోరారు. మూడు రోజుల క్రితం వసతిగృహంలో 16 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారు.

# సీఎం కప్పు క్రీడాలను ప్రారంభించిన మండల ప్రత్యేక అధికారి.. బి సత్యనారాయణ

**పెద్దేముల్ డిసెంబర్ 12(ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వం యువత, విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్పు క్రీడా పోటీలను మండల ప్రత్యేక అధికారి బి.సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. ఈ క్రీడలలో మండల పరిధిలోని.. పెద్దేముల్, మారేపల్లి, బుద్ధారం, మన్నంపల్లి తదితర గ్రామాలకు చెందిన పాఠశాలల విద్యార్థులు ఈ ఆటల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ... ఆటలలో గెలుపు ఓటములు సహజమని పేర్కొన్నారు. గెలుపు, ఓటమికి కేవలం సెకండ్ దూరం మాత్రమే ఉంటుందని అది అధిగమించిన వారు గెలుస్తారని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు చదువుతోపాటు క్రీడాలు కూడా ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన వెల్లడించారు. క్రీడల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఆయన తెలిపారు. మండల స్థాయిలో గెలిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన



అభినందించారు. ఈ మేరకు ఈరోజు నిర్వహించిన పోటీల్లో కోకో బాలికలు, కబడ్డీ బాలికల టీం మరియు కబడ్డీ, కోకో లో బాయ్స్ గెలుపొందడం జరిగింది. గెలిచిన వాళ్లను జిల్లా స్థాయికి పంపిస్తామని ఫిజికల్ డైరెక్టర్ రాధాకృష్ణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు.. తహసిల్దార్ వెంకటేశ్ ప్రసాద్, విద్యాధికారి నర్సింగ్ రావు, ఎంపీడీవో జర్నప్ప,పంచాయతీ కార్యదర్శి మొగులయ్య, ఫిజికల్ డైరెక్టర్ లు.. రాధాకృష్ణ, మధు, ప్రశాంత్ రెడ్డి, కిష్టయ్య, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మగౌరవ సభను విజయవంతం చేద్దాం

**- కోకాపేట్‌లో రాష్ట్ర కురుమ సంఘం భవనము హాస్టల్ ఆత్మ గౌరవ భవనం ప్రారంభోత్సవం**



**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 12 (ప్రజాక్షేత్రం)**

కోకాపేట్ లో రాష్ట్ర కురువ సంఘం భవనం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దిరామయ్య మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి శ్రీ హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ శ్రీ ఎమ్మెల్సీ ఎగే మల్లేశం రాష్ట్ర కురుమ సంఘం పెద్దలు నాయకులు కురుమ సోదరులు కురుమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలి రావడం జరుగుతున్నారు .కాబట్టి హత్నూర మండలంలోని అన్ని గ్రామాల నుండి కురుమలు పెద్ద ఎత్తున ఆత్మగౌరవ భావన ప్రారంభోత్సవానికి పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పేర్కొంటూ నేడు హత్నూర మండలంలోని దౌల్తాబాద్ లో నేడు మండలంలోని కురుమ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించి వివిధ గ్రామాలను సందర్శించి జన సమీకరణ కోసం కులబాంధవులను కలవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు గారి కిష్టయ్య మాస్టారు కురుమ సంఘం నాయకులు అచ్చిని శ్రీశైలం గౌడిచర్ల శ్రీశైలం కడగొని పాండు తొగరుపల్లి శ్రీశైలం కృష్ణ కొన్యాల శ్రీశైలం బక్క నారాయణ తదితరులు పాల్గొన్నారు




## బంట్వారంలో ఘనంగా సీఎంకప్పుక్రీడలపోటీలు...



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 ( ప్రజాక్షేత్రం):**

గురువారం బంట్వారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిం చిన సీఎం కప్ క్రీడలకు మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు వారికి వివిధ క్రీడా పోటీలు నిర్వహించి మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి గారి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యాదగిరి, శాకం నరసింహులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శాకం రాములు,కోటపల్లి సుదర్శన్, పి వెంకటయ్య, మోహన్ రెడ్డి, నరసింహులు, పద్మారావు, ఆలంపల్లి శ్రీనివాస్, పురుషోత్తం, మల్లేశం,ఎంపీడీవో, ఎంఈఓ, ఎంపీ ఓ, వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు,ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామ పాదుక పట్టాభిషేకం

**- ఎంతగానో ఆకట్టుకున్న చిన్న జీయర్ స్వామి ప్రవచనాలు**




**ప్రత్తిపాడు డిసెంబర్ 12 (ప్రజాక్షేత్రం ప్రతినిధి)**



కాకినాడ జిల్లా నియోజవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో జై శ్రీరామ్,జై శ్రీమన్నారాయణ నినాదం మ్రారుమోగింది. నరేంద్ర గిరి కొండపై ఆంధ్రా భద్రాదిగా పేరుగాంచిన క్షేత్రంలో గురువారం అంగరంగ వైభవంగా శ్రీరామ పాదుకా పట్టాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు త్రిదండి చిన్న జీయర్ స్వామితో పాటు,అహోబిలం రామానుజ జీయర్ స్వామి పాల్గొన్నారు. తొలుత ప్రముఖ వ్యాపారవేత్త అనంతపల్లి శ్రీనివాస్ ఇంటి వద్ద వివిధ రకాల హిందూ సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలతో ఊరేగింపుగా బయలుదేరిన స్వామి వారికి ఆంధ్రా భద్రాద్రి క్షేత్రం ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన అందించిన ప్రవచనాలు భక్తులను ఎంతగానో ఆకట్టు కున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, వైసీపీ నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు,ప్రత్తిపాడు జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి, కర్రి పాపారాయుడు, పలువురు రాజకీయ నాయకులు,వేల సంఖ్యలో భక్తులు శ్రీరామ పాదుకా పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదములు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్రీరామ్ సేవక్ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.

## పే స్కేల్, క్రమబద్ధీకరణ చేసే వరకు పోరాడుతాం..

- సమగ్ర శిక్ష అధ్యక్షుడు నర్సింహులు.



**పెద్దేముల్ డిసెంబర్ 12(ప్రజాక్షేత్రం):**

పే స్కేల్ క్రమబద్ధీకరణ చేసే వరకు మా పోరాటాన్ని కొనసాగిస్తామని మండల సమగ్ర శిక్ష అధ్యక్షుడు నర్సింలు పేర్కొన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా ఆర్డీవో కార్యాలయం ముందు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం మాకు ఉద్యోగ రక్షణ కల్పించాలని, పే స్కేల్ క్రమబద్ధీకరణ ఏర్పాటు చేసి మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించేంతవరకు మా ఉద్యమాన్ని ఆపేది లేదని వెల్లడించారు. నేటితో ఆరవ రోజు పూర్తి చేసుకొని, ఏడవ రోజు జిల్లావ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు అందరం కలిసి దీక్ష నిర్వహించామని ఆయన అన్నారు. ఈ మేరకు ప్రభుత్వం స్పందించి మా యొక్క డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో..పెద్దేముల్ మండల సమగ్ర శిక్ష అధ్యక్షులు బి నర్సింలు, మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, ఎంఆర్సి సిబ్బంది, టీవీది క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, మెసెంజర్,పిటిఐ ఉద్యోగులు, ఐఈఆర్పి ఉద్యోగులు, కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ ఎంపిక లో భాగంగా భద్రాచలంలో 16 వ తేదీన జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్.



**భద్రాచలం, డిసెంబర్ 12(ప్రజాపక్షేత్రం):-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరగనున్న సీఎం కప్ 2024 లో భాగంగా జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు నిర్వహిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ,పవర్ లిఫ్టింగ్ లో పాల్గొనే క్రీడాకారులు,తమ ఆధార్ కార్డ్ తీసుకొని 16-12-2024 ఉదయం 8:30 గంటలకు సిటీ స్టైల్ జిమ్ అంబేద్కర్ సెంటర్, భద్రాచలం లో రిపోర్ట్ చేయాలని సూచించారు.ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, జూనియర్ బాయ్స్ అండ్ జూనియర్ గర్ల్స్ వయస్సు ఇరవై మూడు సంవత్సరాల లోపు మాత్రమే కలిగి ఉండాలని సూచించారు.ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులను ఈనెల 27 నుంచి జనవరి 2 వరకు జరిగే స్టేట్ కాంపిటీషన్ కు అర్హత సాధించగలరు.ఈ పోటీలలో పాల్గొనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కలదు.అర్హత కలిగిన ప్రతి క్రీడాకారుడికి ప్రవేశం ఉచితం అని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

## రైతు బిడ్డకి సంకెళ్లేసిన ఈ ప్రభుత్వానికి ప్రజలు త్వరలో బుద్ధి చెప్తారు

- మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**వికారాబాద్ డిసెంబర్ 12 (ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లాలగచర్ల రైతు ఈర్యా నాయక్‌కు గుండెపోటు రాగా అతనిని జైలు నుంచి ఆసుపత్రికి తరలించే సమయంలో చేతికి బేడీలు వేయడం క్రూరం, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్న.హీర్యానాయక్‌కు ఇదివరకే గుండె నొప్పి వచ్చిన రైతుని చిన్న చూపు చూసే ఈ ప్రభుత్వం ఏ మాత్రం స్పందించక చికిత్స చేయించకపోవడంతో అతడికి మళ్ళీ గుండెపోటు వచ్చింది.రైతుని రాజు చేస్తాను అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుకి బేడీలు వేసి హీనంగా చూస్తుంది.రైతుకు బేడీలు వెయ్యటం అమానుషం, దీనికి సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి.రైతులకి సంకెళ్లేసిన ఈ ప్రభుత్వానికి త్వరలో ప్రజలు బుద్ధి చెప్తారు.

## కొంగర రావిరాల గ్రామంలో 41 రోజు కార్తిక సేవ భజనలు కార్యక్రమాలు

**మహేశ్వరం డిసెంబర్ 12 (ప్రజాక్షేత్రం)**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం తుక్కుగూడ మున్సిపాలిటీ కొంగర రవిరాల గ్రామంలో ప్రతి సంవత్సరం కార్తిక సేవ భజనలు ఈ సంవత్సరము కూడా 41 రోజు కార్తిక సేవ భక్తిశ్రద్ధలతో చిన్న పెద్దవాళ్లు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతిరోజు భజనల్లో పాల్గొన్నారు చివరి రోజు గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు

# ఏ.వి కళాశాలలో కొండా వెంకట రంగారెడ్డి గారి 134 వ జయంతి ఉత్సవాలు

**హైదరాబాద్ డిసెంబర్ 12 (ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ , నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న ఏ.వీ కళాశాలలో ఈరోజు కొండా వెంకట రంగారెడ్డి గారి 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారు మాట్లాడుతూ కొండా వెంకట రంగారెడ్డి గారు గొప్ప సంఘసంస్కర్త అని, తెలంగాణ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఇతోదికంగ తన వంతు సహాయ సహకారాలు అందించారని కొనియాడాడు. అప్పటి హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి. బూర్గుల రామ కృష్ణారావుతో ఉన్న సన్నిహిత సంబంధాలు. ఇద్దరి మధ్య విభేదాలు, ఆ కాలంలో ఎక్సైజ్, రెవెన్యూ, కస్టమ్స్, అటవీశాఖ, మంత్రిగా కొండా వెంకట రంగారెడ్డి గారు తీసుకున్న నిర్ణయాలు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం, మొట్టమొదటి గా తెలంగాణ ప్రాంతం నుంచి హెూం శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం, ఆ తర్వాత రెవెన్యూ ఎక్సైజ్ మినిస్టర్ ల పదవులను నిర్వహించడం, దస్తావేజులను కులంకషంగా పరిశీలించి, అనుమతి ఇవ్వవచ్చో లేదో ముఖ్యమంత్రికి సిఫారసు చేస్తూ రాయడం, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ పాలనలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను ఎండాగట్టడం, దామోదర సంజీవయ్య మంత్రివర్గంలో కూడా మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం, మలిదశ తెలంగాణ ఉద్యమంలో చార్మినార్ నుండి ఒక లక్ష మంది చేత ర్యాలీని నిర్వహింప చేయడం ఈ ర్యాలీలో కొండ వెంకట రంగారెడ్డి గారి కుటుంబ సభ్యులతో పాటు తెలంగాణ నలుమూలల నుంచి వచ్చిన ప్రజానీకం మధ్య జేజేలు పలుకుతూ ర్యాలీ సాగడం సీమాంధ్ర పాలకుల వెన్నులో వణుకు పుట్టడం. ఇత్యాది విషయాలను అన్నింటిని జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారు వివరించారు. ఈ తరం విద్యార్థిని, విద్యార్థులు తెలుసుకోవల్సినటువంటి చరిత్రక అంశాలు ఎన్నో ఉన్నాయి. వాటన్నింటినీ కేవలం రంగారెడ్డి గారి స్వీయ జీవిత చరిత్రను చదివితే ఆవంతటికి అవే మీకు అర్థమవుతయని సెలవిచ్చారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ప్రొఫెసర్ జి రామి రెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కు డైరెక్టర్ గా సేవలందిస్తున్న జి.బి రెడ్డి గారు.

మాట్లాడుతూ తెలంగాణ వైతళికులలో ఒకరుగా పేరొందిన రంగారెడ్డి గారి 134 వ జయంతి ఉత్సవాలకు నేను హాజరు కావడం ఆనందంగా ఉందని సెలవిచ్చారు. ఆయన చూపిన టువంటి అభ్యుదయ భావజాలం, ఆదర్శ భావజాలం నేటి సమాజానికి ఎంతో అవసరమని, అంటరానితనం, పేదరికం, నిరక్షరాస్యత, సాంఘిక రుగ్మతల పైన ఆయన ఎనలేని పోరాటం చేశారు, సుదీర్ఘ కాలంగా 50 సంవత్సరాలకు పైగా రాజకీయ జీవితాన్ని ఆయన ప్రజలకి అంకితం చేశారు. చివరి దశలో కూడా తెలంగాణ సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షనే శ్వాసగా బతికినటువంటి వ్యక్తి కొండ వెంకట రంగారెడ్డి గారు అని కొనియాడారు. తర్వాత కార్యక్రమంలో కొండా వెంకట రంగారెడ్డి గారి కుమారుడైన ప్రొఫెసర్ కొండా రామచంద్ర రెడ్డి గారు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆయన అధ్యక్ష హెూదాలో అధ్యక్షత పలుకులు పలుకుతూ మమ్ములను అందరూ దొరలు అంటారు.కానీ మేము దొరలం కాదు కాపూరాస్తులం. అంటే వ్యవసాయ చేసుకుంటూ బ్రతికే వాళ్లం. మాడపాటి హనుమంతరావు గారి ప్రోత్బలంతో ఆంధ్రోద్యమే ధ్యేయంగా జరుగుతున్న బ్రిటిష్ ఆంధ్ర ఉద్యమాన్ని చూసి ఇక్కడ ఆంధ్ర జన కేంద్ర సంఘం అని ఏర్పాటు చేశారు. అది రాను రాను ఆంధ్ర మహాసభగా అవతరించింది. ఈ సభలకు ఆయన అధ్యక్షత వహించారు.




బహుశా షాద్ న గర్ లో జరిగిన ఐదవ సభ, మల్కాపురంలో జరిగిన ఏడవ సభ, హైదరాబాదులో జరిగిన 11వ సభకు అధ్యక్షత వహించి ఉన్నారు. ఈ సభలో ఆయన తీసుకున్న నిర్ణయాలు బాల్య వివాహాలను అరికట్టడం, వితంతు పునర్వివాహాలను నిర్వహించడం, అస్పృశ్యత నివారణ , రైతుల సంక్షేమమే ధ్యేయంగా నిర్ణయాలు తీసుకున్నారు. షాద్ నగర్ లోజరిగిన ఆంధ్ర మహాసభలో దాదాపు 15 వేలమంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అంటే ఆనాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఇంతమంది హాజరయ్యారని చెప్పవచ్చు. ఆనాడు తెలంగాణ పల్లెల్లో చిన్నపిల్లలపై దాడులు స్త్రీలపైన అత్యాచారాలు మానభంగాలు, హత్యలు, ఒకటేమిటి సభ్య సమాజం తలదించుకునేలా ఎన్నో సంఘటనలు జరిగాయి. వాటికి సజీవ సాక్షాధారంగా బైరాన్ పల్లి సంఘటనను చెప్పుకోవచ్చు. కడవెండి సంఘటన. నిజాం కు నమ్మిన బంటు అయిన కాసిం రజ్వీ చేసిన దురాగతాలు అన్నీ ఇన్ని కావు. నిజాం అసఫ్ జాయిల జెండాను ఎర్రకోటపై ఎగర వేస్తానని మీరు ఉస్మాన్ అలీ ఖాన్ ను నమ్మించి ఒప్పించాడు. అంతటితో రజాకర్ సైన్యం రెచ్చిపోయింది. పోలీస్ చర్య జరిగిన తర్వాత హైదరాబాదు రాష్ట్రం భారత యూనియన్ లో చేరిపోయింది. అని ఆనాడు జరిగిన విషయాలను కళ్ళకు కట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా వ్యవహరించినది కొండా వెంకట రంగారెడ్డి లా కళాశాల ప్రిన్సిపల్ డా. జైపాల్ రెడ్డిగారు, ఈ వేదిక పైన పీ.జీ సెంటర్ డైరెక్టర్ భగవంతు రెడ్డి గారు, ఏ.వీ ఆర్ట్స్ %ఉ% సైన్స్, కామర్స్, కళాశాల ప్రిన్సిపల్ డా. సి.హెచ్ రాజలింగం గారు , వినోద్ రెడ్డి గారు, ఏ.వి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ అచ్యుత ప్రసాద్ రెడ్డి గారు, ప్రత్యేక ఆహ్వానితులుగా ఈ కార్యక్రమానికి పిలవబడ్డరు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## కార్పోరేటర్ అనుచిత వ్యాఖ్యలపై..

# రోడ్డెక్కిన వార్డు సచివాలయ ఉద్యోగులు

- ఒక రోజంతా మాతో తిరిగితే ఏం చేస్తున్నామో తెలుస్తుందని ఆగ్రహం
- అభినందించకపోయినా పర్లేదు..కించపరిచే వ్యాఖ్యలు చేయొద్దని హితవు
- జీవిఎంసీ గాంధీ విగ్రహం ఎదుట మొబైల్ టార్చ్ నిరసన తెలిపిన ఉద్యోగులు




**విశాఖపట్నం, డిసెంబర్ 12(ప్రజాక్షేత్రం):**

విశాఖలో జివిఎంసీ కార్పోరేటర్ కాకి గోవింద రెడ్డి జివిఎం కౌన్సిల్ సమావేశంలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై సచివాలయ ఉద్యోగులు గురువారం సాయంత్రం జివిఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. సచివాలయ ఉద్యోగులకు ఏం పనిలేదని ఖాళీ ఉన్నారని చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఉద్యోగులు రోడ్డెక్కారు. ఉద్యోగులకు వెంటనే క్షమాపణ చెప్పాలన్న ఉద్యోగులు.. ఒక రోజంతా సచివాలయ ఉద్యోగులతో విధి నిర్వహణలో పాల్గొంటే ఉద్యోలు ఏం చేస్తున్నారో తెలుస్తుందని హితవు పలికారు. ఏ ప్రభుత్వశాఖలో లేనివిధంగా ఒక ఉద్యోగంతో అన్ని ప్రభుత్వశాఖల విధులు చేస్తున్నది సచివాలయ ఉద్యోగులు మాత్రమేనని హితవు పలికారు. చేస్తున్నది ఒక శాఖ ఉద్యోగమే అయినా.. అన్ని ప్రభుత్వ శాఖల విధులు చేస్తున్నది ఒక్క సచివాలయ ఉద్యోగులు మాత్రమేనన్నారు. ఇదే సచివాలయ ఉద్యోగులు కోవిడ్ లోప్రాణాలకు తెగించి పనిచేసినపుడు తాము ఏం చేశామో వీళ్లకి కనిపించలేదాని ప్రశ్నించారు. ఈరోజు ఇంటి పన్నులు, నీటి పన్నులు కార్పోరేషన్ కి రాష్ట్ర వ్యాప్తంగా కోట్లలో పెరుగుతున్నాయంటే అది ఒక్క సచివాలయ ఉద్యోగులు పనిచేస్తేనే జరుగుతుందన్నారు. ప్రభుత్వం తమకు అప్పగించే పనులు విధి నిర్వహణలో కాకుండా సాయంత్రం ఐదు దాటిన తరువాత అప్పగించినా ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పిలుపుతో సేవలు చేస్తున్నామన్నారు. వాలంటీర్లు చేసే క్లస్టర్ మేపింగ్ పనులు, డోర్ టూ డోర్ సర్వేలు కూడా చేస్తున్నామన్నారు. ఎంతో ఉన్నత విధ్యలు చదువుకొని కేవలం ప్రభుత్వ ఉద్యోగమనే కారణంతోనే చిన్న ఉద్యోగమైనా సేవలు చేస్తున్నామన్నారు. తాము కేవలం నెలకి రూ.30వేలు మాత్రమే తీసుకుంటున్నామని అన్నారు. ఇతర ప్రభుత్వశాఖలకు ఉద్యోగుల మాదిరిగా రెండవ శనివారాలు, ఆదివారాల్లోనూ తాములు సెలవులు తీసుకోకుండా ప్రత్యేక విధులు నిర్వహిస్తున్నామన్నారు. అలాంటి తమపై జీవిఎంసీ కార్పోరేట్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మండి పడ్డారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు రాకముందు సేవలకి, తాము వచ్చిన తరువాత అందుతున్న సేవలు ఏంటో ఒక్కసారి తెలుసుకోవాలన్నారు. తాము చేస్తున్న పనులను ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గుర్తించిన విషయాన్ని కార్పోరేటర్లు తెలుసుకోవాలన్నారు. వాస్తవానికి ప్రభుత్వం తమకు ఇవ్వాల్సిన పదోన్నతులు, సర్వీసు నిబంధనలు ఇవ్వకపోయినా.. ప్రభుత్వ సేవకులుగా ప్రజలకు అన్ని రకాలుగా ఉపయోగపడుతున్నామన్నారు. ఇతర ప్రభుత్వశాఖల ఉద్యోగుల మాదిరిగా తమకు కూడా ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకే పనులు అప్పగించాలని, సర్వీసు నిబంధనలు, ప్రమోషన్ ఛానల్, పీఆర్సీ ప్రయోజనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున సచివాలయ ఉద్యోగులు పాల్గొని తమ ఆందోళనను, ఆవేదనను తెలియజేశారు. శాంతియుతంగా మొబైల్ లైట్ నిరసన తెలియజేశారు.

# లబ్దిదారులకు సొంత జిల్లాల్లోనే ఇళ్ల స్థలాలు

- హడ్కో నుంచి మరో రూ.12వేల కోట్ల రుణం
- అమరావతిలో ఆర్5 జోన్ పై సీఆర్‌డిఏ కీలక ప్రకటన

**అమరావతి,డిసెంబర్ 12 (ప్రజాక్షేత్రం):**

అమరావతిలో వైసీపీ ప్రభుత్వ హయంలో సీఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌లో చేర్చిన ఆర్5 జోన్ పై కలెక్టర్ల సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్ స్పష్టత ఇచ్చారు. కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన జగనన్న ఇళ్ల స్థలాల లబ్దిదారులకు వారి సొంత జిల్లాల్లోనే ఇంటి స్థలాలు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం ఎన్టీర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లు సహకరించాలని కోరారు. భూములను ఎంపిక చేస్తే సీఆర్డీఏ నిధులు సమకూరుస్తుందన్నారు. రాజధానికి సంబంధించిన 15 వేల కోట్ల రుణాన్ని ఆసియా అభివృద్ధి బ్యాంకు తమ బోర్డు మీటింగ్ లో క్లియర్ చేసిందని, డిసెంబరు 19 తేదీన ప్రపంచబ్యాంకు బోర్డు కూడా అమరావతి రుణంపై నిర్ణయం తీసుకుంటుందని వివరించారు. జనవరి నాటికి 31 వేల కోట్ల రుణం అమరావతి నిర్మాణానికి అందుబాటులోకి వస్తుందన్నారు. జూన్ లో సీఎం చంద్రబాబు పర్యటన తర్వాత రాజధాని నిర్మాణంపై రోడ్ మ్యాప్ ఇచ్చారని, గడచిన మూడు నెలల్లో ధ్వంసమైన పరిస్థితుల్ని గాడిన పెట్టగలిగామన్నారు. గడచిన ఐదేళ్లలో పనులు ఆగిపోయాయి, చాలా మెటిరియల్ దొంగిలించారని వివరించారు. రహదారులను కూడా తవ్వేశారని, యంత్రాలు కూడా పాడైపోయాయని చెప్పారు. మొత్తంగా అంతా ధ్వంసమైన పరిస్థితి అక్కడి నుంచి మొదలు పెట్టి పునర్నిర్మాణం దిశగా అడుగులేస్తున్నట్టు వివరించారు. రాజధాని పునర్నిర్మాణంపై ఇంజనీర్లు, ఐఐటీ చెన్నై, హైదరాబాద్ నిపుణులతో అధ్యయనం చేయించి ఓ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేశామని, ఇప్పుడు కొత్త పనులు చేపట్టేందుకు వీలుగా కార్యాచరణ సిద్ధం చేయగలిగామన్నారు. రూ.20,500 కోట్ల పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి పాలనా అనుమతులు కూడా తీసుకున్నట్టు తెలిపారు. హడ్కో కూడా మరో రూ. 11 వేల కోట్లు కూడా రుణం ఇచ్చేందుకు ఆమోదం తెలిపిందని మొత్తంగా 31 వేల కోట్ల రూపాయల మేర రుణం రాజధాని నిర్మాణాలకు అందుబాటులోకి వస్తుందన్నారు. కీలకమైన నిర్మాణాలతో పాటు రైతులకు ఇచ్చే ల్యాండ్ పూలింగ్ స్కీమ్ లే అవుట్ లో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలు కూడా ఈ నిధులతోనే పూర్తి చేస్తామన్నారు.

రాజధానిలో పనుల్లో మానవ వనరులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు కూడా ప్రపంచ బ్యాంకు నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. ఆర్ 5 జోన్ కారణంగా మాస్టర్ ప్లాన్ లో ఇబ్బందులు వచ్చాయని, ఎన్టీ ఆర్, గుంటూరు జిల్లాలోని లబ్దిదారులకు ఆయా జిల్లాల్లోనే ఇళ్ల స్థలాలు ఇచ్చేలా ప్రణాళిక రూపొందించినట్టు తెలిపారు. లబ్దిదారు లకు స్థలాలు ఇచ్చేందుకు ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లు ముందుకు రావాలీ ఉందన్నారు. ఇళ్ల స్థలాల కోసం డీపీఆర్ లు సిద్ధం చేస్తే అందుకు అనుగుణంగా నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయంలో అమరావతిలో పేదలకు ఇంటి స్థలాలను కేటాయించడంతో పాటు లే ఔట్ అభివృద్ధి చేయడంపై రైతులు కోర్టును ఆశ్రయించారు. 50వేల మందికి ఇంటి పట్టాలు కూడా జగన్ చేతులు మీదుగా జారీ చేశారు. విజయవాడ, గుంటూరు నగరాల్లో ఇళ్లు లేని వారికి అమరావతిలో ఇళ్ల స్థలాలు కేటాయించారు.

## బుద్ధ ధ్యాన మందిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, డిసెంబర్ 12(ప్రజాక్షేత్రం):**

రైల్వే న్యూ కాలనీ రెసిడెన్సీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుద్ధ ధ్యాన మందిరంను విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కె . ఎమ్. హైస్కూల్ ప్రాంగణంలో ప్రారంభించారు .ఈ సందర్భంగా అసోసియేషన్ ఏర్పాటు చేసిన బుద్ధుని విగ్రహం ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు చేపట్టిన మంచి కార్యక్రమాలు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి మనిషి అజ్ఞానానికి, కష్టాలకి కారణాల్ని , వాటి నుంచి విముక్తి పొందడానికి మార్గాన్ని తెలుసుకున్న మహనీయుడు బుద్ధుడు అని అన్నారు. శాంతియుత సమాజానికి బాటలు వేసిన ఆయన బోధనలు పట్ల ప్రపంచం ఆకర్షితులు అయ్యిందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీమతి లీలావతి, కూటమి సీనియర్ నాయకులు శ్రీ అక్కిరెడ్డి జగదీష్ , కూటమి అధ్యక్షులు రమణారావు , గురు గోవింద్ , నాగమణి , వాకింగ్ అసోసియేషన్ కమిటీ, స్థానిక ప్రజలు, జనసేన పార్టీ నేతలు మద్రివేముల శ్రీనివాస్ , శ్రీమతి అలేఖ్య , రాజు పాల్గొన్నారు....



ప్రజాక్షేత్రం

శుక్రవారం 13 డిసెంబర్ 2024

# ముఫసాలో సత్యదేవ్ వాయిస్



హాలీవుడ్ సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ ది లయన్ కింగ్‌కు ప్రీక్వెల్‌గా వస్తోంది ముఫాసా: ది లయన్ కింగ్. అకాడమీ అవార్డ్ విజేత బేరీ జెంకిన్స్ దర్శకత్వం వహించిన ఈ మూవీ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా సందడి చేయనుంది. ఈ సినిమాలో వన్ ఆఫ్ కీ రోల్ టాకా (సింహం) పాత్రకు సత్యదేవ్ వాయిస్ ఓవర్ అందించాడు. బ్రతికిపోయాం.. మనల్ని కాపాడింది నేనే.. టాకా పాత్రకు వాయిస్ ఓవర్ అందించిన వీడియోను సత్యదేవ్ షేర్ చేశాడు. అంతేకాదు ముఫాసా ది లయన్ కింగ్ సినిమాకు పనిచేయడం పట్ల తన ఎక్జయిట్‌మెంట్‌ను అందరితో షేర్ చేసుకున్నాడు. నాకు లయన్ కింగ్ అంటే చాలా ఇష్టం. ఎప్పుడూ ఆ సినిమా చూసినప్పుడల్లా.. అందులో ఏదో ఒక పాత్రకు నేను వాయిస్ ఇవ్వాలని అనుకునేవాడిని. యానిమేషన్ సినిమాకు ఎప్పుడూ వాయిస్ ఇవ్వలేదు. కానీ తొలిసారి ఇచ్చాను. చాలా సంతోషంగా ఉంది.. అంటూ షేర్ చేసిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీ తెలుగు వెర్షన్‌లో ముఫాసా పాత్రకు టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు వాయిస్ అందించాడని తెలిసిందే. హిందీ వెర్షన్‌లో ముఫాసా పాత్రకు బాలీవుడ్ యాక్టర్ షారుఖ్ ఖాన్ వాయిస్ ఓవర్ అందించాడు

# 20న ప్రేక్షకుల ముందుకు ఉపేంద్ర

వినూత్న కథాంశాలను ఎంచుకొని సినిమాలు చేస్తుంటారు కన్నడ అగ్రనటుడు ఉపేంద్ర. ఆయన పోషించే పాత్రలు కూడా విలక్షణంగా అనిపిస్తాయి. ఈ నేపథ్యంలో ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న పీరియాడిక్ ఫాంటసీ చిత్రం 'యూఐ'పై ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. లహరి ఫిల్మ్స్ పతాకంపై జి.మనోహరన్, కేపీ శ్రీకాంత్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకురానుంది. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నది. తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తయింది. యూ/ఏ సర్టిఫికెట్ లభించింది. చాలా విరామం తర్వాత ఉపేంద్ర దర్శకత్వం వస్తున్న ఈ సినిమాలో ఎన్నో సర్‌ప్రైజ్‌లుంటాయని మేకర్స్ తెలిపారు. సమకాలీన సమాజంలోని సంఘటనలతో పాటు భవిష్యత్తు భారతంలోని సమస్యలను కథాంశంగా తీసుకొని తనదైన శైలిలో ఉపేంద్ర ఈ సినిమాను తెరకెక్కించారని, కొంతభాగం కథ 2040లో నడుస్తుందని, విజువల్స్ అబ్బురపరుస్తాయని చిత్ర బృందం పేర్కొంది. రీష్మా నానయ్య, మురళీశర్మ, సన్నీ లియోన్, నిధి సుబ్బయ్య తదితరులు ఈ చిత్రలో నటించారు.



## మీడియాకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన సాయిపల్లవి

అగ్ర కథానాయిక సాయి పల్లవి గురించి ప్రత్యేక పరి చయం అవసరం లేదు. ప్రేమమ్, ఫిదా, గార్గి సినిమాలతో తనకంటూ స్టార్ హీరోయిన్‌గా గుర్తిం పు తెచ్చు కుంది. రీసెంట్‌గా అమరన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ భామ.. ప్రస్తుతం నాగ చైతన్యతో తండేల్ అనే సినిమా చేస్తుంది. అయితే సాయి పల్లవి వెజిటేరియన్ అన్న విషయం తెలి సిందే. ఇప్పటికే చాలా ఇంటర్వ్యూలో ఈ విషయం గురించి ప్రసా వించింది. అయితే తాజాగా బాలీ వుడ్ రామాయణం సినిమా కోసం సాయి పల్లవి నాన్ వెజ్ మానేస్తుం దంటూ తమిళ మీడియా ఒక కథనం ప్రచురించింది. దీంతో ఈ విషయం వివా దం అవ్వగా.. దీనిపై సాయి పల్లవి స్పందిస్తూ.. మీడియాకు వార్నింగ్ ఇచ్చింది. తమిళ అగ్ర మీడియా రామాయణ్ సినిమా గురించి రాస్తూ.. "సాయిపల్లవి ఇప్పుడు బాలీవుడ్‌లో రామా యణం అనే ప్రాజెక్ట్‌లో నటించబోతుంది. దీనికోసం షూటింగ్ ముగిసే వరకు ఎలాంటి నాన్ వెజ్ ముట్టు కోకుడదని తాను నిర్ణయించుకున్నట్లు తెలి పింది. అలాగే మంసాహారం తినకుండ విదేశాల కు వెళ్లినప్పుడు తనతో పాటు చెఫ్‌ను కూడా వెంట తీసుకువెళుతుంది. ఈ చెఫ్ సాయిపల్లవి కోసం వెజ్ డిన్నర్ తయారు చేస్తారు" అంటూ రాసు కోచ్చింది. అయితే దీనిపై ఘాటుగా స్పందించింది సాయి పల్లవి చాలా సార్లు, దాదాపు ప్రతిసారి.. నా మీద వచ్చే పుకార్లు లేదా తప్పు డు వార్తలను పట్టించు కోను. ఈ విషయం దేవునికి కూడా తెలుసు. ముఖ్యంగా నా సినిమా రిలీజ్‌లు, అనౌన్స్ మెంట్‌లు వచ్చినప్పుడు ఇలాంటివి ఎక్కువగా వ్యాపిస్తాయి. అయితే ప్రతిసారి ఇలా అవుతుంటే మాత్రం స్పందించక తప్పదు. నెక్స్ట్ టైం ఇలాంటి తప్పుడు వార్తలను అగ్ర మీడియాలు కానీ వాటికి చెందిన సోషల్ మీడియా పేజీలు కానీ ప్రచురిస్తే నా తరపు నుంచి చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అంటూ సాయి పల్లవి రాసుకోచ్చింది.



## నయనతారకు మద్రాసు హైకోర్టు నోటీసులు

'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విషయంలో లేడీ సూపర్‌స్టార్ నయనతార, తమిళ స్టార్ నటుడు ధనుష్ మధ్య వివాదం కొనసా గుతోంది. ఈ డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'నేనూ రౌడీనే' మూవీలోని మూడు సెకండ్ల క్లిప్పింగ్‌ను వాడుకున్నారంటూ ధనుష్ ఇటీవలే మద్రాసు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నయన్ దంపతులతోపాటు వారికి చెందిన రౌడీ పిక్చర్స్‌పై దావా వేశారు. దీనిపై తాజాగా మద్రాసు హైకోర్టు విచారణ జరిపింది. ఈ వ్యవహారంపై జనవరి 8వ తేదీలోపు సమాధానం ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు నయన్ దంపతులతోపాటు నెట్‌ఫ్లిక్స్‌కు నోటీసులు జారీ చేసింది. విఘ్నేష్ దర్శకత్వంలో వహించిన 'నానుమ్ రౌడీ దాన్'(2016) సినిమా నయన్ జీవితంలో కీలకం. ఆ సినిమా సమయంలోనే వారిద్దరూ ప్రేమలో పడ్డారు. అందుకే అందులోని సన్నివేశాల ను, పాటలను డాక్యుమెంటరీలో ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో.. దానికి సంబంధించిన ఎన్‌వోసీ(అనుమతి పత్రం) కోసం ఆ చిత్ర నిర్మాతైన హీరో ధనుష్‌ని డాక్యుమెంటరీ మేకర్స్ సంప్రదించారు. రెండేళ్లపాటు పోరాడినా ధనుష్ మాత్రం అందుకు అనుమతి ఇవ్వలేదు. డాక్యుమెంటరీ స్ట్రీమింగ్‌కి వస్తున్న నేపథ్యంలో రీసెంట్‌గా ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్‌లో 'నానుమ్ రౌడీ దాన్' సినిమాలోని మూడు సెకన్ల క్లిప్స్ ఉండటంతో, అందుకు నష్టపరిహారంగా 10కోట్ల రూపాయ లు డిమాండ్ చేస్తూ నయనతార టీమ్‌కు ధనుష్ లీగల్ నోటీ సులు పంపారు. దాంతో మనసు నొచ్చుకున్న నయనతార.. ధనుష్‌కు భారీ లెటర్‌ని రాసింది. ఇందులో ఆయనపై తీవ్ర విమర్శలు చేసింది. దీంతో ఆగ్రహించిన ధనుష్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు నయన్ దంపతులపై దావా వేశారు.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330